


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
జిల్లాల అనుబంధం




•సంపుటి : 4 •సంచిక : 210 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ మంగళవారం 27 ఆగస్టు 2024 •పేజీలు : 11 •వెల : 6/-

# హైదరాబాద్ ఇకపై 'హైడ్రా'బాద్ అవుతుందేమో!





**అక్షరవిజేత హైదరాబాద్ :** 'అదేదో హైడ్రా అట కద.. హైదరాబాద్ లో చెరువులను మింగేసి ఇళ్లు కట్టిన పెద్దపెద్దవాళ్ల భరతం పడుతోందట.. అలాంటి మన ఊరిలోనూ ఉంటే బాగు..' తెలంగాణలోని ఓ సాధారణ గ్రామంలో చాయ్ బండి దగ్గర కొందరి ముచ్చట...

"సారూ.. మా ఊరిలో ఒకప్పు 8 ఎకరాల్లో చెరువు ఉండేది.. కబ్జా చేసి వెంచర్లు వేశారు. దానిని వెదికి పెట్టండి".. తుమ్మలచెరువు జాడ కనిపించట్లేదని పహాడీషరీఫ్ పోలీసు స్టేషన్ లో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ గ్రామస్థుల ఫిర్యాదు.

ఇదీ ప్రస్తుతం హైదరాబాద్ లోనే కాదు తెలంగాణ వ్యాప్తంగా నడుస్తున్న చర్చ.. కమిషనర్ ఏవీ రంగనాథ్ సారథ్యంలో.. ఆక్రమణలపై దూకుడుగా వెళ్తున్న హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఎసెట్స్ మానిటరింగ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ(హైడ్రా) బడాబాబుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. గత ఆదివారం కేంద్ర మాజీ మంత్రి పళ్లంరాజు, కావేరీ సీడ్స్ యజమాని భాస్కర్ రావు, ప్రొ కబడ్డీ లీగ్ ఓనర్ శ్రీనివాస్ భార్య అనుపమ తదితరులు గండిపేట చెరువు ఫుల్ ట్యాంక్ లెవల్ లో ఎకరాలకు ఎకరాలు ఆక్రమించి కట్టిన ఫాంహౌస్ లను నేల మట్టం చేసింది. నిన్నటికి నిన్న సినీ నటుడు నాగార్జున కట్టిన ఎన్ కన్వెన్షన్ ను తెల్లారేసరికి కూల్చేసింది. మొత్తం మూడు నెలల్లో రాజధానిలో చెరువులు, పార్కు స్థలాలు ఆక్రమించి 18 చోట్ల చేపట్టిన 166 నిర్మాణాలను పడగొట్టామని హైడ్రా ప్రభుత్వానికి నివేదించింది. చెరువుల పూర్తిస్థాయి నీటిమట్టం(ఎఫ్ టీఎల్), బఫర్ జోన్ లో నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా ఏర్పాటైనప్పటి నుంచి చేపట్టిన చర్యలపై సర్కారుకు నివేదిక సమర్పించింది.

## స్వచ్ఛందంగా ఫిర్యాదులు..

హైడ్రా రంగంలోకి దిగాక హైదరాబాద్ వ్యాప్తంగా చెరువులను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలపై ప్రజలు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల నేతల నుంచి స్వచ్ఛందంగా ఫిర్యాదులు అందుతుండడం గమనార్హం. అంతేకాదు.. ప్రజాప్రతినిధుల అక్రమ నిర్మాణాలకు సంబంధించి డ్రోన్ చిత్రాలను 'ఎక్స్'లో పోస్ట్ చేస్తున్నారు. వాటిని సైతం కూల్చాలని హైడ్రాను డిమాండ్ చేస్తున్నారు. ఇందులో అన్ని రాజకీయ పార్టీల నాయకుల నివాసాలు ఉండడం చెప్పుకోదగ్గ అంశం.

## మా ఊరికీ కావాలి ఓ హైడ్రా..

నిజాయతీపరుడైన అధికారిగా పేరున్న కమిషనర్ రంగనాథ్ ఆధ్వర్యంలో హైడ్రా చేపడుతున్న కూల్చివేతలను సహజ వనరుల రక్షణ పట్ల ఆపేక్ష ఉన్నవారిని ఆకట్టుకుంటోంది. దీంతోపాటు తమ కళ్లెదుటే ఆక్రమణలకు గురైన చెరువులు, నీటి కుంటలను చూసి సాధారణ ప్రజలూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందుకే తమ గ్రామానికీ హైడ్రా రావాలంటూ ఆహ్వానిస్తున్నారు. ఈ మేరకు కొందరు హైదరాబాద్ త్వరలో 'హైడ్రా'బాద్ కానుదంటూ సందర్భోచితంగా స్పందించారు.

కొసమెరుపు: కొన్ని దశాబ్దాల కిందట డిగ్రీ చదివిన యువత ఉపాధి కోసం హైదరాబాద్ వచ్చేవారు. ఎక్కడ ఉన్నావని ఎవరైనా అడిగితే హైడ్రాబాద్ అని చెప్పేవారు. వారు అప్పుడు వ్యవహారికంలో అలా అన్నప్పటికీ ఇప్పుడదే సార్థకమయ్యేలా ఉంది.

## హైడ్రా పేరుతో పేదలను భయపెట్టొద్దు

### ఎమ్మెల్యే కృష్ణారావు



**అక్షరవిజేత కేపీహెచ్‌బీ కాలనీ :** రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా పేరుతో పేద ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం తగదని, కక్షసాధింపు చర్యలతో కాకుండా..రాజకీయాలకు అతీతంగా చెరువుల ఆక్రమణలపై చర్యలు తీసుకుంటే పూర్తిగా సమర్థిస్తానని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం నగరంలోని చెరువుల పరిరక్షణ కోసం చర్యలు చేపట్టడం మంచి ఆలోచన అన్నారు. గొలుసుకట్టు చెరువులు, నాళాలపై ఆక్రమణలను తొలగించి అభివృద్ధి చేయాలని కోరారు. చెరువులలో భూమి పట్టాదారులకు అన్యాయం చేయొద్దని, చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లను పక్కాగా గుర్తించాలని, పట్టాదారులకు టీడీఆర్ ఇచ్చి..ఆ స్థలాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సూచించారు.

కూకట్‌పల్లిలో గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మైసమ్మచెరువులో రాజీవ్ గాంధీ నగర్ వెలిసిందని, అక్కడ నివసిసస్తున్న నిరుపేద లకు ఏ విధంగా న్యాయం చేస్తారో చెప్పాలన్నారు. మున్సిపల్, హెచ్ఎండీఏ అనుమతులతో నిర్మించిన భవనాలలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, సామాన్యులు బ్యాంకులలో లోన్‌లు తీసుకుని ప్లాట్స్‌ను కొనుగోలు చేశారని, ఇప్పుడు ఆ ఇండ్లు చెరువులో ఉన్నాయని కూల్చివేస్త కొన్నవారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.

చెరువులను బాగు చేయాలనుకుంటే..నగరంలోని నియోజకవర్గాల వారీగా నోడల్ ఆఫీసర్లను నియమించి స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్థులను చేస్తూ ప్రజలకు అన్యాయం జరుగకుండా చర్యలు తీసుకోవా లన్నా రు. నియోజకవర్గంలోని బోయిన్‌పల్లి చెరువు పరిసరాలలో 40 ఏండ్ల క్రితం ఏర్పడిన కాలనీలో నిరుపేదలైన దళితులకు, దేవాలయానికి, శ్మశానవాటికకు నోటిసులు ఇచ్చారని ఈ చర్య సరికాదన్నారు. ఆయా ప్రాంతాల లో చెరువులు, నాలాల అభివృద్ధిలో భాగంగా గూడు కోల్పోయే పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లను కేటా యించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.



## కులగణనపై కేంద్రం ఎందుకు వెనుకాడుతోంది..?

### -అసదుద్దీన్ ఓవైసీ

**అక్షరవిజేత హైదరాబాద్ :** కులగణనపై ఏఐఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించాలని తాము పార్లమెంట్ వేదికగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరినా ఇంతవరకూ ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. 2010లో పీ చిదంబరం నిర్వహించిన సామాజిక సర్వే నివేదికను మోదీ ప్రభుత్వం దేశ ప్రజల ముందుంచాలని ఓవైసీ డిమాండ్ చేశారు.

ఈ నివేదికను ఎందుకు తొక్కిపెడుతున్నారని ఆయన నిలదీశారు. జనగణన నిర్వహించకుండా అడ్డుపడుతున్నదెవరని అసదుద్దీన్ ఓవైసీ నిలదీశారు. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని నరేంద్ర మోదీ ప్రభుత్వం పాటించాల్సిన అవసరం లేదని అన్నారు. పార్లమెంట్‌లో ఈ దిశగా బిల్లు ప్రవేశపెడితే తామంతా మద్దతు పలుకుతామని చెప్పారు.

కాగా, జనగణనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యల పట్ల ఆర్జేడీ నేత మనోజ్ కుమార్ ఝా అభ్యంతరం వ్యక్తం చేశారు. 2021 నుంచి ఎలాంటి జన గణన నిర్వహించలేదు.. జనగణన చేపట్టకపోవడం దేశంలో ఇదే తొలిసారి దీన్ని ఎందుకు నిలిపివేశారని ఆయన ప్రశ్నించారు. ఇంత పెద్ద దేశంలో సంక్లిష్ట సమయాల్లోనూ జనగణనను ఆపలేదని ఆందోళన వ్యక్తం చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లే ప్రమాదం ఉంది



**అక్షరవిజేత హైదరాబాద్ :** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఆయన జన్మస్థలం అయిన జైళ్లను బాగుచేయాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. హైదరాబాద్‌లోని మగ్దుమ్ భవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. హైడ్రా చర్యల వల్ల బడా బాబులు జైలుకు వెళ్లాల్సి వస్తుందా లేదా వారి ఒత్తిడితో రేవంత్ రెడ్డే జైలుకు వెళ్లే ప్రమాదం ఉందన్నారు. ప్రధానిగా మోదీ అయ్యాక నేను సన్యాసిని.. నాకు అవినీతి చేయాల్సిన అవసరం లేదు అన్నారు. అప్పులు ఎగ్గొట్టిన వాళ్లలో ఒక్క విజయ్ మాల్యా తప్ప మిగితా అందరూ గుజరాత్ వారేనని గుర్తు చేశారు.మోదీ దయతో అదానీ పెరిగారు. ఆయన సొంతంగా ఎదగలేదన్నారు. సెబీ కూడా అదానీకి దాసోహం అయ్యిందని విమర్శించారు. పదేళ్లలో నిత్యావసర సరుకుల ధరలు పెరిగాయి. పెరిగిన ధరలకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 1 నుంచి 7 వరకు దేశ వ్యాప్తంగా నిరసనలకు సీపీఐ పిలుపు ఇచ్చిందన్నారు. ఆర్ఎస్ఎస్ మోదీని మార్చే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు.ట్రాఫిక్ నుంచి హైదరాబాద్ బయటపడాల్సిన అవసరం ఉందన్నారు. హైడ్రా పని తీరు అభినందనీయమ న్నారు. ప్రభుత్వ భూమి నోటరీ పద్ధతుల్లో కూడా కొందరు అమ్మకాలు చేశారు.ఎన్ కన్వెన్షన్ విషయంలో నాగార్జున నుంచి డబ్బులు వసూలు చేసి.. చెరువు నిర్మాణం చేయా లన్నారు. రేవంత్ రెడ్డి పులి మీద సవారీ చేస్తున్నాడు. మధ్యలో ఆపేస్తే.. పులి తినేస్తుందని హెచ్చరించారు. నాగార్జున బఫర్ జోన్‌లో కాదు ఎఫ్‌టీఎల్‌లోనే నిర్మాణం చేశాడన్నారు. ఎంఐఎం చెబుతున్నట్లు ప్రభుత్వ ఆఫీస్ లు కూల్చేసే విషయంపై రేవంత్ రెడ్డి అఖిల పక్ష సమావేశం పెట్టాలన్నారు. ప్రభుత్వ సంస్థలు ప్రజలకు సేవలు అందిస్తున్నాయి. వాటితో ప్రైవేటు నిర్మాణలు పోల్చడం తప్పన్నారు.

# ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు కార్యక్రమం




**అక్షర విజేత సిద్దిపేట** వన్ టౌన్ ఎస్ఐ కనకయ్య గౌడ్, పోలీస్ కళాబృందం సభ్యులు, తెలంగాణ సాంస్కృతిక సారధి బృందం సభ్యులు కార్యక్రమం నిర్వహించారు.మోటర్ సైకిల్ నడిపే ప్రతి వ్యక్తి హెల్మెట్ ధరించాలి.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, మరియు పిల్లలు ఎక్కడికి వెళుతున్నారు, ఏం చేస్తున్నారు, ఎవరెవరితో తిరుగుతున్నారు, వారి ప్రవర్తనలో ఏమైనా మార్పులు ఉన్నాయా,ఇంటికి ఏమైనా ఆన్లైన్ ద్వారా పార్శల్స్ వస్తున్నాయా ప్రతి ఒక్కటి గమనిస్తూ ఉండాలని తల్లిదండ్రులకు సూచించారు పిల్లల ప్రవర్తనలో ఏవైనా మార్పులు ఉంటే ఎలాంటి అనుమానం వచ్చిన వెంటనే పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని తెలిపారు యువతి యువకులను గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాల బారిన పడకుండా కాపాడుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అట్టి వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు.సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు, ప్రజాప్రతినిధులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ వ్యాధి గ్రస్తునికి ఆర్థిక సహాయం అందించిన బళ్ల సూర్యచక్రం



**అక్షర విజేత, దేవరపల్లి** గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలంయర్నగూడెం గ్రామంలో వ్యవసాయకూలీ బిరుదుగడ్డ రవీంద్ర గత సంవత్సరకాలంగా ఇన్ఫెక్షన్ల కారణంగా కిడ్నీ గుండె ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్నాడు రెక్కాడితే కానీ డొక్కాడని రవీంద్ర వైద్య చికిత్స నిమిత్తం ఆర్థికంగా ఇబ్బంది పడటమే కాకుండా వృద్ధుడైన తండ్రి భార్యా పిల్లల పోషణకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు కిడ్నీ సంబంధిత డయాలసిస్ కొరకు ప్రతీవారం రాజమహేంద్రవరం వెళ్ళవలసి వస్తుంది.విషయం తెలుసుకున్న మానవత జిల్లాకమిటీ సభ్యులు బళ్ల సూర్యచక్రం రవీంద్రను పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు డయాలసిస్ కొరకు వెళ్లి వచ్చేందుకు తెదేపా పార్టీ ఉచిత అంబులెన్స్ ఏర్పాటు చేస్తానని యువపారిశ్రామికవేత్త పెన్మత్స సుబ్బరాజు తెలిపారు.వైద్యంకోసం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న రవీంద్ర కుటుంబాన్ని మానవతా మూర్తులు ఆదుకోవాలని సూర్యచక్రం దాతలను కోరారు కార్యక్రమంలో తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షులు బొల్లిన విజయభాస్కర్, పాలపాటి వెంకటగిరి, ఎండివి ప్రసాద్, మద్రి వెంకటేసు, ఎలిపెం మహేంద్ర, పాలూరి బాలాజీ మహాలక్ష్మి భీమేష్ పెద్దిలియ్య అంబేద్కర్ యూత్ తదితరులు పాల్గొన్నారు

## కృష్ణ మందిరంలో పూజలు నిర్వహిస్తున్న యాదవ సంఘం నాయకులు

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**అక్షర విజేత బనగానపల్లె :** మండలంలోని యనకండ్ల గ్రామంలోని కృష్ణ మందిరంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం యనకండ్ల గ్రామంలోని కృష్ణ మందిరంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఉదయం 7 గంటలకు స్వామివారికి గోపూజ ,గణపతి పూజ ,అర్చన, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు సానెం బాలసుబ్బయ్య యాదవ్, బాణాల రామసుబ్బయ్య యాదవ్ ,పెండేకంటి వెంకటసుబ్బయ్య యాదవ్, దాట్ల శ్రీరాములు యాదవ్ ల ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్ట వేడుకలను ఘనంగా నిర్వహించారు . ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీకృష్ణుని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఉట్టి మహోత్సవం నిర్వహించారు. సాయంత్రం శ్రీకృష్ణుని ఉత్సవ విగ్రహాలను గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. శ్రీకృష్ణుని కోలాటం బృందం చే నిర్వహించిన కోలాటం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ నియోజకవర్గ కన్వీనర్ మద్దయ్య యాదవ్, గొర్రెల పెంపకదారుల సహకార సంఘం అధ్యక్షులు దాట్ల జానకి రాముడు యాదవ్, ఉపాధ్యక్షులు సానం బాల తిమ్మయ్య యాదవ్, యాదవ సంఘం నాయకులు పెండేకంటి నాగసుబ్బయ్య యాదవ్, మంటి బ్రహ్మయ్య యాదవ్, శివ యాదవ్, ఉమ్మడి అంకన్న యాదవ్ బాణాల మస్తాన్ యాదవ్ నాగరాజు యాదవ్, చెరువుపల్లె నాగరాజు యాదవ్, ఎర్ర పాపన్న గారి సుబ్బయ్య యాదవ్, బ్రహ్మం యాదవ్ , గీత కమిటీ సభ్యులు శివయ్య ,బిసి మహేశ్వరరెడ్డి, యాదవు లు, గ్రామ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తక్కల్లపల్లి రాజుకు ఆత్మీయ పరామర్శ

**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ యువనేత..జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ నాయకుడు..ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు. వీరాభిమాని తక్కల్లపల్లి రాజు నానమ్మైన రాధమ్మ (90) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. కాగా టిడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్ట్ యూనియన్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల మహేందర్ గౌడ్, ప్రెస్ క్లబ్ మండల ఉపాధ్యక్షుడు వేముల కిరణ్ గౌడ్ లు సోమవారం ఇస్సిపేటలోని తక్కల్లపల్లి రాజు స్వగృహానికి చేరుకొని ఆయనను ఆత్మీయంగా పరామర్శించారు. ఈ సందర్భంగా తక్కల్లపల్లి రాజు నానమ్మ మనశ్శాంతిగా స్వర్గ లోకం ప్రాప్తిరస్తు కలగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గాజుల పరశురాం, ముకుంధా రెడ్డి, పెంతల సురేందర్, గాజుల కుమార్, గడ్డం శ్రీను



తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మదర్ థెరిస్సా జయంతి వేడుకలు

### -పాల్గొన్న కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు




**అక్షర విజేత, కొవ్వూరు** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం.కొవ్వూరు పట్టణంలోని రోడ్ కమ్ రైల్వే బ్రిడ్జి వద్ద గల టోల్ గేట్ సెంటర్లో గల మదర్ థెరిస్సా ఆటో ఓనర్స్ & డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా 114వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మున్సిపల్ చైర్ పర్సన్, భావన రత్నకుమారి కంఠమణి రామకృష్ణ జొన్నలగడ్డ సుబ్బారాయచౌదరి , నామన పరమేశ్వరరావు అనపర్తి గోపాలకృష్ణ , దాసరి రామకృష్ణ యాసవరపు శ్రీనివాస్ , పి విశ్వం , యనమదల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు..



**అక్షర విజేత,పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేట్ కృష్ణాష్టమి పురస్కరించుకొని సోమవారం పెద్ద శంకరంపేట లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో.. సంస్కార్ విద్యాలయంలో భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా కృష్ణాష్టమి వేడుకలను కనుల పండుగగా నిర్వహించారు.. పలువురు చిన్నారులు చిన్ని కృష్ణుడు వేషధారణతో విద్యార్థినిలు గోపికల వేషధారణలో కోలాటాలు ఆడుతూ పాటలు పాడుతూ పెద్దల సమక్షంలో ఉట్టిని కొట్టించారు.. సంస్కార్ విద్యాలయంలో చిన్నారులను శ్రీకృష్ణ తులాభారం కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్.. నాయకులు దాదిగారి గంగాధర్ క్రాంతి లాల్ సుభాష్ గౌడ్ రాజేందర్ గౌడ్ రాజన్ గౌడ్ రమేష్ కందుకూరి రవీందర్. కృష్ణమూర్తి.. ప్రధానాచార్యులు వీరప్ప.. సీతారామారావు సతీష్ గౌడ్ విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులుతదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలో పాల్గొన్న ఎం.రాజేంద్రప్రసాద్ యాదవ్

### -వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.




**అక్షర విజేత పెబ్బేరు** పెబ్బేరు,పట్టణ కేంద్రంలో త్రైత సిద్ధాంతము వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలకు వారి ఆహ్వానం మేరకు పాల్గొని పల్లకి సేవలో పాల్గొనడం జరిగింది, మానవ సేవనే మాధవసేవగా భక్తి తత్వంతో ప్రజా సంక్షేమం కోసం సంస్కృతిక పెబ్బేరు బస్టాండ్ నుండిసుభాష్ చంద్ర బోస్ చౌరస్తా వరకు కోలాటాలతో ప్రజలను ఉత్సాహపరిచారు కార్యక్రమాలు ఎంతో గాను దోహదపడతాయని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం. రాజేంద్రప్రసాద్ యాదవ్ కొనియాడారు, యావత్తు ప్రజానీకానికి శ్రీ కృష్ణాష్టమి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్,శ్రీ రంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్, రాంపురం సహదేవుడు,రఘువీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి సంబరాలు

**-గౌతమి మోడల్ హై స్కూల్, ఎక్స్ రోడ్.**




**అక్షర విజేత/ మరికల్/ ధన్వాడ** నారాయణ పేట జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాల గౌతమి మోడల్ హై స్కూల్ (ఎక్స్ రోడ్) యందు సోమవారం కృష్ణాష్టమి ఘనంగా నిర్వహించారు.విద్యార్థిని విద్యార్థులకు, గోపికల అలంకరణ మరియు శ్రీకృష్ణుని వేషాధరణ చక్కగా అలంకరించి జున్నుపాల ముంత కొట్టె కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులచే చక్కటి ప్రదర్శనలు చేయించారు. ఈ వేషధరణలో విద్యార్థులు చాలా చక్కగా ముస్తాబై ఆనందంగా ఈ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు,పాల్గొన్నారు.

# యువత అన్ని రంగాల్లో రాణించాలి

**-పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్ధ. సుధాకర్ రెడ్డి**

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** వికారాబాద్ మున్సిపల్ లోని ఎన్నెపల్లి మారుతీ షోరూం ముందు ఏర్పాటు చేసిన డి ఎస్ ఆర్ చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ నూతన కార్యాలయన్ని వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిట్ ఫండ్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. నమ్మకంగా వ్యాపారం చేస్తే చిట్ ఫండ్ రంగంలో మంచి లాభాలు గడించవచ్చని అదేవిదంగా యువత అన్ని రంగాల్లో రానించాలని వికారాబాద్ ప్రాంతంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం. ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో చాలా అభివృద్ధి కార్యక్రమలు జరుగుతాయని, ఉద్యోగ ఉపాధి అవకాశలు ఘననీయంగా పెరుగుతాయని దీమా వ్యక్తం చేసారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, చిట్ ఫండ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీ అనంత పద్మనాభ స్వామి వారిని దర్శించుకున్న బిజెపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** బిజెపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి తాండూరులో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి వెళుతూ మార్గ మధ్యలో అనంతగిరి శ్రీ అనంతపద్మనాభ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్ పటేల్, సీనియర్ నాయకులు కే పి రాజు, వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు, మాజీ ఎంపీటీసీ శరణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ పురందేశ్వరిని కలిసిన నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు





**అక్షర విజేత, దేవరపల్లి** తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందరేశ్వరీ ని గోపాలపురం జనసేన పార్టీ ఇంచార్జ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు ఇటీవల దేవరపల్లి గ్రామంలో గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి ఎంపీ పురందరేశ్వరీ హాజరు కాలేకపోయారు. సోమవారం ఎంపీ కార్యాలయంలో జనసేన పార్టీ నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి సాలువాతో సత్కరించారు. అనంతరం గోపాలపురం నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలు. ఎంపీ దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా దేవరపల్లి మండలంలోని నిడదవోలు నుంచి జంగారెడ్డిగూడెం వెళ్ళేటటువంటి రాష్ట్ర రహదారి ఎర్నగూడెం. సంగాయగూడెం గ్రామాల మధ్య చాలా అధ్వానంగా ఉందని తెలియజేశారు. మండలంలో గ్రిన్ ఫీల్డ్ హైవే వద్ద లింక్ రోడ్డు సమస్య ఉందని ద్వారకాతిరుమల నల్లజర్ల మండలాల్లోని పంచాయతీల్లో పెండింగ్ పనులు వివిధ అంశాలపై ఎంపీ కి వివరించడం జరిగింది. ఎంపీ పురందరేశ్వరి. సానుకూలంగా స్పందించి త్వరితగతిన ఈ అంశాల మీద దృష్టి పెడతానని. తెలియజేశారు..

ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డి గర్ల సువర్ణ రాజు జిల్లా కార్యదర్శి ఆవుపాడు సర్పంచ్ అచ్యుత సత్యనారాయణ దేవరపల్లి మండల ప్రెసిడెంట్ కాట్నం గణేష్, ద్వారక తిరుమల మండలాధ్యక్షులు దాకారపు నరసింహమూర్తి అనీశెట్టి గంగరాజు, , గోపాలపురం మండల ఉపాధ్యక్షులు గణపతి దేవరపల్లి మండల ఉపాధ్యక్షులు చప్పటిశివ నాగప్రసాద్, , కృష్ణం పాలెం సర్పంచ్ నాయుడు దుర్గ ప్రసాద్ ప్రగడ రాంబాబు, బూసి బాబు. వల్లి మాస్టర్, పోతుల కనకరాజు బళ్లా రాము గోపాలపురం జనసేన నాయకులు, వివిధ మండలాల గ్రామ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు జనసైనికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీచైతన్య విద్యాసంస్థల ఎదుట ధర్నాలకు పిలుపునిచ్చిన పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర కమిటీ



**అక్షర విజేత సిద్దిపేట** శ్రీచైతన్య విద్యా సంస్థలలో ఫీజుల దోపిడీ పై ఈడి,సిబిఐ దర్యాప్తు సంస్థలతో విచారణ చెప్పటాలనీ మరియు 2025-2026 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లను నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ 27మంగళవారం 28బుధవారం ఆగస్టు తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా శ్రీచైతన్య విద్యా సంస్థల ముందు ధర్నాలకు పిలుపునిచ్చినట్లు పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.శ్రీకాంత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.అన్ని జిల్లాల్లో ఈ ధర్నాలు జరగనున్నట్లు తదుపరి ఛలో శ్రీ చైతన్య హెడ్ ఆఫీస్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు.

# శ్రీశైలక్షేత్రంలో శాస్త్రోక్తంగా గోపూజ

**అక్షరవిజేత, శ్రీశైలం :** శ్రీశైల మహాక్షేత్రం కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం ఉదయం ఆలయ ప్రాంగణంలోని శ్రీ గోకులంలో గోపూజను నిర్వహించింది.ప్రతినిత్యం ఆలయంలో ప్రాతకాల సమయంలో నిత్యసేవగా గోపూజ నిర్వహించబడు తున్నప్పటికీ, కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం నిత్యసేవతో పాటు విశేషంగా గోపూజ జరిపించబడింది. శాస్త్రోక్తంగా జరుపబడిన ఈ గోపూజలో ముందుగా ఆలయప్రాంగణంలోని శ్రీ గోకులములో గోవులకు, గోవత్సాలకు ఆవుదూడలకు పూజాదికాలు జరిపించబడ్డాయి.ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు, వేదపండితులు పూజాసంకల్పాన్ని పఠించారు.ఈ సంకల్పములో సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, అతివృష్టి, అనావృష్టి నివారించబడాలని, పాడిపంటలతో దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, అగ్నిప్రమాదాలు, వాహనప్రమాదాలు మొదలైనవి నిరోధించబడాలని, అందరికి శ్రేయస్సు కలగాలని చెప్పబడింది. ఆ తరువాత పూజాదికాలు నిర్విఘ్నంగా జరిగేందుకుగాను ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది.అనంతరం శ్రీసూక్తంతోనూ, గో అష్టోత్తరమంత్రంతోనూ,



గోవులకు షోడశ ఉపచారాలతో పూజాదికాలు జరిపించబడ్డాయి. చివరగా గోవులకు నివేదన, నీరాజన మంత్రపుష్పాలు సమర్పించబడ్డాయి.ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు దంపతులు,సహాయ కార్యనిర్వహణాధికారి ఐ.ఎన్.వి. మోహన్, పర్యవేక్షకులు డి. స్వర్ణలత, అర్చకులు, వేదపండితులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# కిడ్నీ బాధితుడుకు మానవతా, స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్థిక సహాయం

**అక్షర విజేత, దేవరపల్లి,** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం ఎర్నాగుడెం. గ్రామానికి చెందిన బిరుదు గడ్డ రవీంద్ర, కిడ్నీ తదితర సమస్యలతో పడుతున్నాడు అతనికి మానవత స్వచ్ఛంద సంస్థ దేవరపల్లి వారు 5వేల రూపాయలను రామన్నపాలెం జనసేన అధ్యక్షులు ఉప్పల అయ్యప్ప వేయి రూపాయలు అందించారు



కార్యక్రమంలో మానవత జిల్లా కమిటీ సభ్యులు బళ్ల సూర్యచక్రం, బండి సూర్య ప్రకాశరావు, కేశిరాజు వెంకట రాజ్ కుమార్, యలమాటి సత్యనారాయణ, తీగెల రాజా, పప్పు రామారావు, తదితరులు పాల్గొన్నారు

# నిస్వార్థ సేవకుడు కందుల నాగరాజు



**అక్షర విజేత (విశాఖ బ్యూరో)** ఎలాంటి స్వార్థం లేకుండా ప్రజలకు మంచి చేయాలనే తపనతో నిస్వార్థ సేవలను అందజేస్తున్న 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కుందుల నాగరాజు ఎంతైనా అభినందనీయులని అతని సేవలు మరింతగా కొనసాగాలని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు,సోమవారం నగర జనసేన పార్టీ కార్యాలయంలో విశాఖ దక్షిణ నియోజకవర్గం 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు నిర్వహించిన కార్యక్రమంలో నూతన వధూవరులు లక్ష్మణ్ - నీరజ లను ఆశీర్వదిస్తూ ఎమ్మెల్యే వంశీకృష్ణ చేతుల మీదుగా వధువుకు బంగారు తాళిబొట్టు, పట్టు బట్టలు, మధు పరకాలు, పెళ్లికి అయ్యే ఖర్చు అలాగే పెళ్లి రిజిస్ట్రేషన్ ఖర్చులు కూడా అందజేశారు, ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సమక్షంలో ఇటువంటి మంచి కార్యక్రమం జరపడం ఆనందంగా ఉందని,సేవే లక్ష్యంగా తను చేస్తున్న మంచి కార్యక్రమాలు పట్ల ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని, నియోజకవర్గంలో ఎవరికి ఎటువంటి అవసరం వచ్చిన వారికి సేవలు అందించేందుకు దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ ఎప్పుడు ముందుంటారని అన్నారు,

# ప్రజారోగ్యంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి



**అక్షర విజేత సిద్దిపేట** ప్రభుత్వం ప్రజారోగ్యంపై దృష్టి పెట్టాలని, అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరిపడే మందులు అందుబాటులో ఉంచాలని బి జె వై ఎమ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నీలం దినేష్ అన్నారు. సోమవారం పార్టీ నాయకులతో కలిసి సిద్దిపేటలో మాట్లాడారు. జిల్లాలోని ఏ ఆసుపత్రి చూసినా రోగులతో నిండిపోవడం ఆందోళన కలిగించే విషయమన్నారు. పట్టణంలో ఇటీవల డెంగ్యూతో బాలుడు మృతి చెందినప్పటికీ అధికారులు స్పందించడం లేదని వాపోయారు

# మందకృష్ణ మాలలపై అనుచిత వాక్యాలు మానుకో



**అక్షర విజేత సిద్దిపేట** సిద్దిపేట జిల్లా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రోజు సిద్దిపేట పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో జిల్లా కన్వీనర్ నరసింహులు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. మందకృష్ణ మాలలపై అనుచిత వాక్యాలు చేయడం బాధాకరమని కారం చేడు, చుండూరులో మాదిగ సోదరులకు మద్దతుగా నిలిచింది సాటి దళిత మాల సోదరులను గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. వర్గీకరణ ముసుగులో సాటి దళితులను దుషణ తగదని హితవు పలికారు.

# ఘనంగా గౌతమ్ మోడల్ స్కూల్, శ్రీవాణి విద్యా మందిర్ పాఠశాల లో కృష్ణాష్టమి సంబరాలు



**అక్షర విజేత /మరికల్/ ధన్వాడ :** నారాయణ పేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని శ్రీవాణి విద్యా మందిర్ పాఠశాలలో పెద్దచింతకుంట గ్రామ స్టేజ్ సమీపం లాల్ కోట క్రాస్ రోడ్డు దగ్గర ఉన్న గౌతమ్ మోడల్ హై స్కూల్ లో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు గోపికల అలంకరణ మరియు శ్రీకృష్ణుని వేషాధరణ చక్కగా అలంకరించి జున్నుపాల ముంత ఉట్టికొట్టె కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ఉట్టికొట్టె కార్యక్రమంలో ఉత్సాహభరితంగా పాల్గొన్నారు. చిన్నారి విద్యార్థులు కృష్ణుడు గోపికలుగా చాలా చక్కగా ముస్తాబై ఆనందంగా ఈ వేడుకలను జరుపుకున్నారు. డాన్సులు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ కొత్తపల్లి రాజేందర్ రెడ్డి, శ్రీవాణి విద్యా మందిర్ కరస్పాండెంట్ వేముల వెంకటేశ్వర్లు శర్మ, ప్రిన్సిపాల్ వినతమ్మ రెడ్డి, ఉపాధ్యాయులు రమేష్, రఘు, పూర్ణిమ, స్రవంతి, బాలరాజ్, శారద, విద్యార్థులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**అక్షర విజేత కొండపాక** కొండపాక మండలం సిరిసినగండ్ల ఉన్నత పాఠశాలలో 2008-09లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. దాదాపు 15 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని యోగ క్షేమాలుఅడిగి తెలుసుకున్నరు అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువా, మెమోంటోలతోసన్మానించారు.

# ప్రజలకు సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

**-ఎలాంటి పేపర్లు లేని 11 మోటార్ సైకిల్ వాహనాలను సీజ్ చేయడం జరిగింది.**

**-5000 రూపాయల ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు సీజ్ చేయడం జరిగింది.**

**-ఎలాంటి అనుమతి లేకుండా బెల్ట్ షాప్ పై రైడ్ చేసి రూ.4,000 లిక్కర్ సీజ్ చేయడం జరిగింది.**

**-నార్కటిక్స్ డాగ్స్ అనుమానస్పద ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించడం జరిగింది.**





**అక్షర విజేత సిద్దిపేట :** పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం సిద్దిపేట ఏసిపి మధు, ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కెసిఆర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో సిద్దిపేట ఏసీపీ మధు, ఆధ్వర్యంలో కమ్యూనిటీ కార్యక్రమం నిర్వహించారు.

సోమవారం రోజు సాయంత్రం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి. ఈ కార్యక్రమం ఇందిరమ్మ కాలనీ ప్రజలకు మరియు, డబుల్ బెడ్ రూమ్ ప్రజలకు రక్షణ పరంగా తీసుకోవలసిన చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సిద్దిపేట ఏసీపీ మధు మాట్లాడుతూ ప్రజల రక్షణ గురించి ప్రజలకు భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి మరియు ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని, పట్టణాలలో కాలనీలో గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని తెలిపినారు.

గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరియు సైబర్ నేరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈనెల జూలై 1 నుండి భారతదేశ వ్యాప్తంగా నూతన చట్టాలను అమలు చేయడం జరుగుతుందన్నారు ఈ చట్టాలలో నేరం చేసిన నేరస్తులకు కఠిన శిక్షలు ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా మహిళల రక్షణకు చట్టాలు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. నూతన చట్టాల గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.

అత్యాధునిక టెక్నాలజీ టీఎస్ కాప్ అధునాతన యాప్ ద్వారా ఫేషియల్ రికగ్నషన్ సిస్టం ద్వారా అనుమానితుల ఫోటో తీసి చెక్ చేయడం ద్వారా ఎవరైనా పాత నేరస్తులు నేరం చేసి ఉంటే వెంటనే వారి ఫోటో వారి బయోడేటా వారు చేసిన నేరం వివరాలు క్షణంలోనే తెలిసిపోతాయి పాత నేరస్తుల ఫోటోలు తీసి మరియు ఫింగర్ ప్రింట్ ద్వారా చెక్ చేయడం జరిగిందని తెలిపినారు.

నేనుసైతం అనే కార్యక్రమం ద్వారా గ్రామాలలోని ప్రజలు ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు వ్యాపారస్తులు గ్రామ పెద్దలు, వివిధ కుల సంఘాల నాయకులు, వివిధ యూనియన్ నాయకులు, ఉద్యోగులు, సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని పోలీస్ శాఖకు సహకరించాలని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన అమాయకులైన ప్రజలను కేసుల నుండి రక్షించవచ్చు, మరియు గ్రామంలో ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే తెలుసుకోవచ్చునని తెలిపారు.

సీజ్ చేసిన వాహనాల సంబంధించిన పత్రాలు చూపించి తీసుకొని వెళ్ళవచ్చు, లిక్కర్ మరియు గుట్కాలపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది.ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వారి యొక్క వాహనాలకు ఆర్ సి, ఇన్సూరెన్స్, మరియు డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలని తెలిపారు,ఎలాంటి పత్రాలు లేని వాహనాలు నడపవద్దని నడిపేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపినారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, ఈ మధ్యకాలంలో హెల్మెట్ లేక కొందరు యువకులు రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగిందని హెల్మెట్ భారంగా కాకుండా బాధ్యతగా భావించి ధరించాలని సూచించారు. పాత వాహనాలు కొనేటప్పుడు వాటి యొక్క డాక్యుమెంట్స్ చెక్ చేసుకుని కొనాలని డాక్యుమెంట్స్ లేని వాహనాలను కొనుగోలు చేయవద్దని తెలిపినారు.

సోమవారం రోజు స్వాధీనం చేసుకున్న వాహనాలను యజమానులు వాటికి సంబంధించిన పత్రాలు చూపించిన తర్వాత తిరిగి వారి వాహనాలను వారికే అప్పగించడం జరుగుతుందని. కాలనీలో ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ తిరుగుతున్న మరియు గ్రామంలో చుట్టుపక్కల గ్రామంలో ప్రభుత్వం నిషేధించిన గంజాయి గుట్కాలు అమ్ముతున్నా కలిగి ఉన్న వారి సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో తెలపాలని లేద డయల్ 100 కాల్ కు ఫోన్ చేసినాచో వెంటనే చర్యలు చేపడతాం అని యువత చెడు అలవాట్లకు బానిసలు కాకుండా మంచిగా చదువుకొని వారి తల్లిదండ్రులకు మరియు వారి ప్రాంతానికి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.

ప్రజలను రక్షించడానికే తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుముఖం ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపినారు. ఎలాంటి పరిచయ లేని వారికి ఇల్లు కిరాయి ఇవ్వవద్దని తెలిపినారు. సైబర్ నేరాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, సైబర్ నేరగాళ్ల వలలో పడి ఎంతోమంది తమ విలువైన డబ్బులు పోగొట్టుకోవడం జరుగుతుంది. సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే బ్యాంకు సంబంధించిన9 వివరాలు, ఓటిపి తదితర నెంబర్లు ఎవరికీ తెలియపరచ కూడదు వాట్సప్ లలో అనుమానాస్పదంగా వచ్చే బ్లూ కలర్ మెసేజ్లను క్లిక్ చేయకూడదు సైబర్ నేరం జరిగిన వెంటనే ఎన్.సి.ఆర్.పి. పోర్టల్ (డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ సైబర్ క్రైమ్ గౌట్ ఇన్ లో ఫిర్యాదు చేయడం బాధితులకు ఉన్న ఒకే ఒక గొప్ప ఆయుధం. టోల్ ఫ్రీ నెంబర్లు 1930 డయల్ 100, కాల్ చేయండి తదితర అంశాల గురించి గ్రామస్తులకు తెలియపరిచారు.

ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, దుబ్బాక సీఐ శ్రీనివాస్, ఎస్ఐలు నరసింహారావు, కనకయ్య, అసిఫ్, అపూర్వ రెడ్డి, రాజేష్, హరీష్, పరుశురామ్, ఆర్ఎస్ఐలు రోహిత్, బాలకృష్ణ,వెంకటరమణ, అంజయ్య,మరియు పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆ జోన్ లో టౌన్ ప్లానింగ్ అధికారులు ఉన్నట్టా? లేనట్టా?

**అక్షర విజేత (విశాఖ బ్యూరో)** విశాఖలో అక్రమ నిర్మాణాల పరంపర బహు జోరుగా సాగుతుంది, అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ సిబ్బంది నిద్రావస్థలో ఉండగా మాకేంటి మమ్మల్ని ఆపేది ఎవరు అంటూ అక్రమ నిర్మాణాలు జోరుగా హుషారుగా కొనసాగిస్తున్నారు బిడర్లు అదే జరుగుతుంది జోన్ 5 పరిధిలోగల 57వ వార్డు తుమ్మడి పాలెం లో, ఇలాంటి నిర్మాణాలను అడ్డుకొని జీవీఎంసీ కి ఆదాయాన్ని సమకూర్చే దిశగా పనిచేయాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు, సచివాలయ ప్లానింగ్ సెక్రటరీ నుండి జోనల్ పరిధిలో టిపిఓ ఆ పై స్థాయి అధికారులు కూడా ఈ అక్రమ నిర్మాణాలపై కన్నెత్తి కూడా చూడడం లేదు, అసలు టౌన్ ప్లానింగ్ అధికారులు ఉన్నట్టా? లేనట్టా? అని స్థానికులు చర్చించుకుంటున్నారు, ఈ అధికారులు వీళ్ళ కార్యాలయాలకు పరిమితం అవుతున్నారు తప్ప క్షేత్రస్థాయిలో పర్యటించి నిర్మితమవుతున్న అక్రమ నిర్మాణాల కట్టడికి ప్రయత్నం చేయడం లేదు, ఒకవేళ వార్డులో సచివాలయం పరిధిలో గల టౌన్ ప్లానింగ్ సెక్రటరీ తమ పరిధిలో గల అక్రమ నిర్మాణాల విషయం డిపిఓ ఆ పై స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన"ఇక మాకు సమాచారం ఇచ్చారుగా- మేము చూస్తాం లే అంటూ దాటవేస్తున్నారని పలువురు సచివాలయ టౌన్ ప్లానింగ్ సెక్రటరీలు వాపోతున్నారు, మా వంతు మా పరిధిలో ఎటువంటి అక్రమ నిర్మాణాలు జరిగిన మా బాధ్యతగా పై అధికారులకు తెలియజేస్తున్నామని తరువాత అధికారులు ఎటువంటి నిర్ణయం తీసుకుంటారో మాకు సంబంధం లేని విషయమని కరాకండిగా సచివాలయం టౌన్ ప్లానింగ్ సిబ్బంది చెబుతున్నారు, అసలు అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ గానీ అగ్నిమాపక శకటం గానీ వచ్చేందుకు వీలు లేని వీధులలో అనుమతులు లేకుండా బహుళ అంతస్తులను నిర్మించడం ప్రమాదకరమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, అంత దర్జాగా తమకు నచ్చిన రీతిలో అక్రమ భవన నిర్మాణాలను చేపడుతున్నారు అంటే బిల్డర్లకు టౌన్ ప్లానింగ్ అధికారుల అండదండలు మెండుగా ఉన్నాయన్న సందేహం రాకమానదు, ఇకపై ఇలాంటి నిర్మాణాలను అడ్డుకోవాలి అంటే జీవీఎంసీలో సంబంధిత అధికారులకు కాకుండా మంగళగిరిలో ఈ శాఖకు సంబంధించిన అధికారులకు లేదా ముఖ్యమంత్రి కి గాని నేరుగా ఫిర్యాదు చేయడమే ఉత్తమమని పలువురు అభిప్రాయపడుతున్నారు.



# సిఎంఆర్ బియ్యం లో పందికొక్కులు

**-సిఎంఆర్ బియ్యం లో గోల్ మాల్!**

**-ఎఫ్ సి ఐ కి ఇవ్వకుండా దోచుక తింటున్న మిల్లర్లు!**

**-కట్టడి చేసే అధికారులే లేరు!!**

**-జిల్లాలో కోట్ల రూపాయల బియ్యం స్కామ్!!**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.** వనపర్తి జిల్లా కేంద్రంలో సీఎంఆర్ బియ్యం సరఫరా లో పందికొక్కుల దోచుకు తింటున్న మిల్లర్లు పట్టించుకునే నాధుడు లేకపోవడంతో విచ్చలవిడిగా కోట్ల రూపాయల స్కాం జరుగుతున్న అధికారులకు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లేకపోవడం అధికారులతో మిల్లర్లు కుమ్మక్కవడంతో సీఎంఆర్ బియ్యంతో కోట్ల రూపాయలు దోచుకుంటున్న మిల్లర్లు ఇతర రాష్ట్రాలకు తరలిస్తూ కోట్ల రూపాయలు దండుకుంటున్నారు.

రాష్ట్రంలో సర్కార్ సొమ్ముతో రైస్ మిల్లర్లు కు కోట్ల దోచుక తింటున్నారు 2021-22 నుంచి 2023-24 సంవత్సరంలో ప్రభుత్వం రైతుల దగ్గర నుంచి వివిధ రూపాలలో ఐకెపి సెంటర్ల ద్వారా ,పిఎసిఎస్ సొసైటీలు, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కోట్ల రూపాయల విలువ గల ధాన్యాన్ని కొనుగోలు చేసింది, దాదాపు పదివేల కోట్ల రూపాయల బియ్యం మిల్లర్ల నుంచి ప్రభుత్వానికి రావాల్సి ఉన్నట్లు తెలుస్తుంది, ఇట్టి విషయంలో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు సీరియస్ గా పరిగణిస్తూ రైస్ మిల్లు యజమానులు సకాలంలో ప్రభుత్వానికి ఇవ్వవలసిన బియ్యం ఇవ్వకపోతే రెవెన్యూ రికవరీ యాక్ట్ పెట్టక తప్పదని హెచ్చరించింది, మిల్లర్ల తీరుపై స్వయంగా హైకోర్టు కూడా సీరియస్ గా పరిగణించడం గమనర్హం అట్టి బియ్యం ఎక్కడ ఉన్నాయని దాదాపు అందరూ మిల్లర్లు ప్రభుత్వానికి బియ్యం ఎగ్గొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని అక్రమాలను బయటపెట్టేందుకు అవసరం అనుకుంటే ఏసీబీ అధికారులకు ఆదేశాలు ఇస్తామని గౌరవ హైకోర్టు హెచ్చరించినట్లు తెలుస్తుంది, రాష్ట్రంలో వివిధ జిల్లాలోని రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి ఇవ్వవలసిన సిఎంఆర్ బియ్యం ఇవ్వడంలో తీవ్ర జాప్యం చేస్తూ డెడ్ లైన్ వాయిదాలను కోరడం కాలక్షేపణ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి, ప్రభుత్వం సకాలంలో సీఎంఆర్ బియ్యం ఇవ్వని మిల్లర్లపైన రెవెన్యూ యాక్టు ఉపయోగించి ఎన్నిసార్లు నోటీసులు పంపించిన ప్రయోజనం శూన్యం రాష్ట్రంలోని నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల లో సీఎంఆర్ (కష్టం మిల్లింగ్ రైస్) ప్రభుత్వానికి అప్పజెప్పడంలో రైస్ మిల్లర్లు రాష్ట్రంలో చివరి స్థానంలో ఉన్నట్లు పౌరసరఫరాల శాఖ అధికారులు అంటున్నారు, ఈ రెండు జిల్లాలలో రైసుమిల్లర్ల యజమానుల ఇష్టారాజ్యం మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతుందని ఆరోపణలు వస్తున్నాయి, గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజాప్రతినిధుల అండదండలు అడ్డం పెట్టుకొని అప్పట్లోనే మంత్రులు శాసనసభ్యుల పేర్లతో రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి ఇవ్వవలసిన సిఎంఆర్ బియ్యం ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించారని ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంబంధిత డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తో పాటు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి రాష్ట్రంలోని రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి చేస్తున్న మోసాల పైన కొరడా గులిపిస్తూ సిఎంఆర్ బియ్యం ఇవ్వాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు, అయినా రైస్ మిల్ యజమానులు వాయిదాల పేరుతో మరికొన్ని రోజులపాటు డెడ్ లైన్ పేరుతో ప్రభుత్వాన్ని సమయం కోరుతూ కాలయాపన చేస్తున్నారు, వనపర్తి జిల్లాలో మొత్తం 130 కోట్ల సిఎంఆర్ బియ్యాని ప్రభుత్వానికి జిల్లాలోని 85 మంది రైస్ మిల్లర్లు ఇవ్వాల్సి ఉండగా ఇందులో 30 మంది రైసుమిల్లర్ల పై రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది, వనపర్తి జిల్లాలో ప్రభుత్వానికి ఇవ్వవలసిన 4422 ఏసీకేలకు గాను కేవలం 942 ఏసీకే లను ప్రభుత్వానికి ఇచ్చినట్టు తెలుస్తుంది,అదేవిధంగా నాగర్ కర్నూల్ జిల్లాల్లో కూడా 109 రైస్ మిల్లు యజమానులు 2,99,663 మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రభుత్వం నుంచి అందించారు, ఇందులో 2,15,098 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ చేసి ఎఫ్ సి ఐ కి అప్పజెప్పాలి కానీ ఇప్పటివరకు కేవలం 45,645 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని మాత్రమే ప్రభుత్వానికి మిల్లర్లు అందించారు, కేవలం అంటే కేవలం 25 శాతం మాత్రమే మిల్లర్లు ప్రభుత్వానికి బియ్యం అప్పజెప్పి చేతులు దులుపుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి, ఒక్క రూపాయి పెట్టుబడి లేకుండా ప్రభుత్వం రైస్ మిల్లర్లకు గత రెండు సంవత్సరాల నుంచి ధాన్యం సేకరించి ఎలాంటి గ్యారంటీలు తీసుకోకుండా వేల కోట్ల రూపాయల విలువగల ధాన్యాన్ని మిల్లర్లకు అప్పజెప్పడం జరిగింది, అందువల్లనే రైస్ మిల్లర్లు ఆడిందే ఆట పాడిందే పాటగా చెలగాటమాడుతున్నారని విమర్శలు వస్తున్నాయి, క్వింటాలు ధాన్యానికి మిల్లర్లు 67 కిలోల బియ్యం కష్టం మిల్లింగ్ రైస్ సీఎంఆర్ చేసి భారత ఆహార సంస్థ ఎఫ్ సి ఐ కి తిరిగి ఇవ్వాలి, కానీ రైస్ మిల్లర్లు నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తూ కొంతమంది మిల్లర్లు నేరుగా ధాన్యాన్ని అమ్ముకుంటే మరికొంతమంది బియ్యం గా తయారుచేసి సొమ్ము చేసుకుంటున్నారు, మరి కొంతమంది మిల్లర్లు బాయిల్డ్ చేసి ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నట్లు తెలుస్తుంది, ఈ విధంగా ఒక్కొక్క రైస్ మిల్ నుంచి ధాన్యం మాయాజాలం అవుతున్న సంబంధిత పౌరసరఫరాల శాఖ అధికారులు మామూళ్ల మత్తులో నిద్రమత్తులో మునిగి తేలుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి, ప్రభుత్వం నుంచి సేకరించిన ధాన్యాన్ని తిరిగి సీఎంఆర్ ఇవ్వడానికి ఆరు నెలల సమయం ఉన్నప్పటికీ సంబంధిత రైసు మిల్లుల యజమానులు రెండు సంవత్సరాలు అవుతున్న కూడా డీలర్లు దగ్గర ఉన్న ప్రభుత్వ ధాన్యం పక్కదారి పట్టించి కోట్ల రూపాయల కుంభకోణాలకు పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నాయి, గత రెండు సంవత్సరాల నుంచి



వానాకాలం, యాసంగి సీజన్లలో ఆరుగాలం రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి వివిధ రైసు మిల్లర్లకు సీఎంఆర్ నిమిత్తం ధాన్యాన్ని ప్రభుత్వం ఇచ్చిన దాన్యంలో 67% మిల్లింగ్ చేసి ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉంటుంది మిగతా 30% బియ్యం ఏడాదిలోపు సీఎంఆర్ గా చేసి ఇవ్వవలసిన బాధ్యత మిల్లర్లకు ఉన్నప్పటికీ ఇప్పటివరకు ధాన్యాన్ని సీఎంఆర్ చేయకుండా రైస్ మిల్లర్లు పక్కదారి పట్టించి ప్రభుత్వానికి మొండి చేయి చెబుతున్నట్టు తెలుస్తుంది, ధాన్యం తీసుకున్న మిల్లర్లు నిబంధనల ప్రకారం 15 నుంచి 30 రోజుల్లోపు సీఎంఆర్ చేసి ఎఫ్ సి ఐ కి తిరిగి ఇవ్వాలి కానీ రైసు మిల్లర్లు అత్యధికంగా ప్రభుత్వానికి బకాయి పడినట్లు తెలుస్తుంది, గత కొన్ని రోజుల నుంచి వనపర్తి నాగర్ కర్నూల్ జిల్లాల్లో రైస్ మిల్లర్లకు నోటీసులు పంపడమే కాకుండా రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద ఆస్తులు జప్తు చేయడానికి వెళ్లిన అధికారులను రైస్ మిల్లర్లు బెదిరిస్తూ భయపెట్టిస్తూ తిరిగి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు కార్యక్రమాల పేరుతో ప్రభుత్వాన్ని పరోక్షంగా బెదిరిస్తున్నారని విమర్శిస్తున్నారు, అంతే వనపర్తి జిల్లా పరిధిలోని కొత్తకోట జాతీయ రహదారి ప్రాంతంలో ఒక రహస్య ప్రదేశంలో రైస్ మిల్ యజమానుల అసోసియేషన్ సమావేశం ఏర్పాటు చేసుకోవడం ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు రావడం ఈ సమావేశంలో ప్రభుత్వం పైన వ్యతిరేకంగా రైస్ మిల్లర్లు అందరు పోరాటం చేయుటకు ప్రణాళికలు చేసుకున్నట్టు తెలుస్తుంది, ప్రభుత్వానికి ఇవ్వవలసిన బియ్యం సకాలంలో ఇవ్వకుండా తిరిగి ప్రభుత్వం పైన పోరాటం చేయడానికి రైస్ మిల్ అసోసియేషన్ పూనుకోవడం పట్ల విమర్శలు వస్తున్నాయి, అందరిని నోరు మూపించి ఎక్కడికి అక్కడ ఎవరు కూడా ప్రశ్నించకుండా డబ్బులతో ఎర్ర చూపి గాలమేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర మంత్రులు కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తూ ఎన్నికల ముందు రైస్ మిల్ యజమానుల తో అవసరాలు ఉంటాయని భావించిన ప్రభుత్వ పెద్దలు రాజకీయ నాయకులు రైస్మిల్ యజమాలతో లాలుచి పడుతున్నట్లు పలు ఆరోపణలు వస్తున్నాయి, అందుకే చూసి చూడనట్లు ఉన్నట్లు తెలుస్తుంది, రైసుమిల్లర్లకు సమయం గడువు కేటాయిస్తూ కాలయాపన చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు, రైస్ మిల్లర్ల పైన కఠిన చర్యలు తీసుకొని గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే రైస్ మిల్లర్లు ఇష్టారాజంగా చెలగాటమాడినట్లు ఎక్కడ చూసినా ఆరోపణ వినిపిస్తున్నాయి, ఇటీవల నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైస్ మిల్ యజమానుల పైన కఠిన నిర్ణయాలు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఇవ్వవలసిన కొన్ని లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సిఎంఆర్ చేసి ప్రభుత్వానికి అప్పజెప్పేందుకు ప్రభుత్వం నిర్ణయాలు కఠినంగా తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు, రైస్ మిల్ యజమానులు మాత్రం నిర్దిష్ట గడువు లోపు డెడ్ లైన్ లోపు ధాన్యాన్ని సీఎంఆర్ చేసి ప్రభుత్వానికి ఇస్తామని అంతవరకు సమయం ఇవ్వాలని రైస్ మిల్ యజమానుల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది, దీనికి ప్రభుత్వం అంగీకరిస్తూ కొంత సమయాన్ని గడువు కేటాయించింది ఆలోపు ఇవ్వకుంటే తమ ఆస్తులు జప్తి చేసి ఇలాంటి శిక్షలు పెట్టిన అభ్యంతరం లేదని రాష్ట్రంలోని వివిధ రైస్ మిల్లు యజమానులు అంటున్నారు, కానీ రైస్ మిల్లు యజమానులు ప్రభుత్వం దగ్గర తీసుకున్న ధాన్యాన్ని సిఎంఆర్ చేసి సకాలంలో ఇవ్వకపోవడానికి కాలయాపన చేయడానికి ప్రధాన కారణం కుట్ర మోసం ఉన్నట్లు పరుగులు భావిస్తున్నారు, ప్రభుత్వం వచ్చే సంవత్సరం జనవరి నుంచి రాష్ట్రంలో రేషన్ దుకాణాల ద్వారా పేద ప్రజలకు సన్న బియ్యం (సోనా మైసూర్) బియ్యాన్ని ఉచితంగా సరఫరా చేస్తున్నట్లు ప్రకటించడంతో ఇదే అదునుగా భావించి రైస్ మిల్ యజమానులు అప్పటివరకు కాలయాపన చేయడానికి ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తుంది, సన్న బియ్యం పంపిణీ చేస్తే ప్రస్తుతం ప్రభుత్వానికి ఇవ్వవలసిన దొడ్డు బియ్యం సీఎంఆర్ కథ సుఖాంతం అవుతుందని రైస్ మిల్లర్లు భావిస్తున్నట్టు తెలుస్తుంది, ఈ విధంగా రైస్ మిల్ యజమానులు ప్రభుత్వాన్ని మోసం చేయడమే కాక రైస్ మిల్లులలో అనేక లోపాలు అక్రమాలు జరుగుతున్నాయని వీటి పైన ఎందుకు సంబంధిత పౌరసరఫరాల శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని అన్ని తెలిసి కూడా అధికారులు తెలియనట్లు నటిస్తున్నట్టు తెలుస్తుంది, ఇప్పటికైనా ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని ప్రజలు కోరుతున్నారు, అంతేకాక ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రతినెల పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి రైసుమిల్లలు సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు కూడా వస్తున్నాయి, రేషన్ డీలర్ల దగ్గర పిడిఎఫ్ బియ్యాని మధ్య దళారులు సేకరించి రైస్ మిల్లులో అమ్ముకుంటున్నారని అక్కడి నుంచి రీసైకిలింగ్ ద్వారా రైస్ మిల్లర్లు ఈ విధంగా కూడా సొమ్ము చేసుకుంటున్నారని ఎక్కడ చూసినా లెక్కలకు మించి రైస్ మిల్లులలో ధాన్యం నిలువలు ఉన్నాయని వాటిని ఎందుకు విచారణ చేయలేదని లెక్కకు మించిన ఆస్తులు ధాన్యం రైస్ మిల్ లో నిల్వలు ఉన్నాయని ఈ విషయంపై కూడా జిల్లా కలెక్టర్ తో పాటు విజిలెన్స్ అధికారులు జిల్లా పౌరసరఫరాల అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు, ఇప్పటికైనా రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి ఇవ్వవలసిన సిఎంఆర్ బిర్యాని సకాలంలో విడుదల చేయాలని లేని పక్షంలో అలాంటి రైసుమిల్లర్ల పై కఠిన చర్యలతో పాటు రైస్ మిల్లులను సీజ్ చేయాలని పలువురు కోరుతున్నారు, రైస్ మిల్లర్లు కోరిన విధంగా గడువులోపు సీఎంఆర్ ఇవ్వకుంటే ఏమి జరుగుతుందో అప్పటివరకు వేచి చూడాలి,

## ఎం.వి.రామన్ పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.** వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలోని ఎం.వి.రామన్ పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాలలోని చిన్నారులతో సాంస్కృతి శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఉపన్యాస కార్యక్రమాలు నిర్వహించి చిన్నారులతో ఉట్టిని కొట్టించారు విద్యార్థులతో ఆనంద ఉత్సవాలతో కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ డాక్టర్ మొగిలి శ్రీధర్ గౌడ్,ప్రిన్సిపాల్ శ్రీమతి ఆన్సి శ్రీధర్ గౌడ్ , వైస్ ప్రిన్సిపాల్ నాయక్ , సిన్ని మేడమ్, సింగోటం, ఐఐటి డీన్ క్రాంతి మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు.

**-ఎమ్మెల్యే పర్నిక రెడ్డి సమక్షంలో.**



**అక్షర విజేత/మరికల్/ధన్వాడ:** నారాయణపేట జిల్లా, ధన్వాడ మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన బీ ఆర్ ఎస్, బిజెపి నాయకులు ,కార్యకర్తలు సోమవారం ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రజా పాలనా కార్యక్రమాలకు ఆకర్షితులై, మరియు ఆరు గ్యారెంటీల అమలు చేసే దిశగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును చూసి ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి రావడం జరిగిందని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని ఆమె కార్యకర్తలను, నాయకులను కోరారు.

## మదర్ థెరిస్సా హెల్పింగ్ హ్యాండ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు





**అక్షర విజేత, దేవరపల్లి** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం పల్లంట్ల గ్రామం లో మదర్ దెరిస్సా హెల్పింగ్ హ్యాండ్ ఆర్గనైజేషన్ మరియు పార్టీ ఇండియా సంయుక్తంగా నిర్వహించిన మదర్ థెరిస్సా జయంతి వేడుకలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మానవత కన్వీనర్ బలుసు సత్యనారాయణ మదర్ దెరిసా విగ్రహానికి పూలమాల వేసినారు ఈ సందర్భంగా మాట్లాడుతూ శాంతి, సహనం, ప్రేమకు, ప్రతిరూపం మదర్ దెరిసా అన్నారు మరియు మానవసేవే మాధవ సేవ అని ప్రపంచానికి సాటి చెప్పిన మాతృమూర్తి ఎంతోమంది అనాధలకు ఆభాగ్యుల ను అక్కున చేర్చుకున్న సేవా మూర్తి అని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో కేకు ను కట్ చేసి అందరికీ పంపిణీ చేసినారు మరియు నిరుపేదలు వృద్ధులకు 50 మందికి దుప్పట్లు పంపిణీ చేసినారు మరియు మొక్కలు పంపిణీ చేసినారు మరియు ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు బ్రదర్ డేవిడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేసినారు మరియు పార్టీ ఇండియా కార్యదర్శి వెంకట్రావు మాట్లాడుతూ మండలంలో అనేక సేవా కార్యక్రమాలు మా సంస్థ నుండి నిర్వహిస్తున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ శివరామకృష్ణ, హేమంత్, మానవత సభ్యులు ఎస్ .శ్రీనివాస్, మరియు గ్రామ పెద్దలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



అక్షరవిజేత,కంగ్టి : శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా సోమవారం కంగ్టి ,తడ్కల్ ఆయా దేవాలయాలు, నివాసాల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిపారు. ఈసందర్భంగా కంగ్టి శ్రీ విఠలేశ్వర దేవాలయం , వివిధ దేవాలయాలు, నివాసాల్లో ఉదయం నుంచి అర్చకులు అభిషేకాలు, వస్త్రాలంకరణ, వివిధ రకాల పుష్పాలు, తులసీ మాలలతో అందంగా అలంకరించారు. అనంతరం శ్రీ కృష్ణ పరమాత్ముడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా చిన్నారులు శ్రీ కృష్ణ, రాధ, గోపికల వేషధారణలు వేశారు. భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

# వాడవాడలా కృష్ణాష్టమి వేడుకలు



అక్షర విజేత (విశాఖ బ్యూరో) శ్రీకృష్ణ భగవానుని జన్మదినం అయినటువంటి కృష్ణాష్టమి సందర్భంగా నగరంలో పలు శ్రీకృష్ణ దేవాలయాలలో కృష్ణాష్టమి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పశ్చిమ నియోజకవర్గం పరిధి పాత గోపాలపట్నంలో గల వేణుగోపాలుని ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలలో భాగంగా వేకువ జాము నుంచే పూజా కార్యక్రమాలను నిర్వహించారు, అలాగే సాయంత్రం భక్తుల సమక్షంలో ఉట్టు ను కొట్టె కార్యక్రమాన్ని నిర్వహించారు, అలాగే చంద్ర నగర్ లో గల శ్రీకృష్ణుని ఆలయంలో భక్తులు వేకువజాము నుంచే పలు పూజా కార్యక్రమాలు నిర్వహించి శ్రీకృష్ణుని పై తమ భక్తిని చాటుకున్నారు.

# చినమిరం విజ్ఞాన భారతి పాఠశాల నందు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు





అక్షరవిజేత,భీమవరం: చినమిరం విజ్ఞాన భారతి పాఠశాల నందు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు అనంతరం స్కూల్ విద్యార్థులు శ్రీ కృష్ణుడు. గోపిక వేషధారణ పోటీలు నిర్వహిం చడం జరిగింది. మరియు విద్యార్థులచే ఉట్టికొట్టే కార్యక్రమము చేపట్టడం జరిగింది. మరియు విద్యార్థులు నృత్య ప్రదర్శనలు చేసారు అనంతరం ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పులపర్తి.రామాంజ నేయులు (అంజిబాబు) మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా విద్యార్థుల్లో ఆద్యాత్మిక భావాన్ని పెంపొందిస్తాయి ఆయన పేర్కొన్నారు. ప్రతి సంవత్సర కృష్ణాష్టమి వేడుకలు మా పాఠశాలలు న్విహించడం ఆనవాయితీగా వస్తుందని ప్రిన్సిపాల్ కె. ఓంకార్ (ప్రసాద్) తెలిపారు. కార్యక్రమం లో కె.వెనిగర్ ప్రాండ్ హెడ్ మాస్టర్ విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాద్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు ..

# పోచమ్మ ముత్యాలమ్మ దేవాలయాల్లో సామూహిక బోనాల సమర్పణ





అక్షర విజేత కొండపాక కుకునూరు పల్లి మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రావణమాసం పురస్కరించుకొని కుకునూరుపల్లి గ్రామంలోని పోచమ్మ ముత్యాలమ్మదేవాలయంలో అమ్మవారికి సామూహిక బోనాలుసమర్పణ సామూహిక వనభోజన కార్యక్రమం నిర్వహించడం జరిగినది అమ్మవారిని ఎల్లవేళలాఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడిపంటలతో గ్రామాన్ని చల్లగా చూడాలని ఉద్దేశంతో ప్రతి సంవత్సరము కుకునూరుపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సామూహిక బోనాల సమర్పణ అమ్మవారికి బియ్యంసమర్పణ ప్రత్యేక పూజలు భో నం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అదే ఈ విధంగా ఈ సంవత్సరం కూడా అమ్మవారికి బోనం సమర్పణ చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో సిద్దిపేటజిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కాసం నవీన్ కుమార్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల పాండురంగం కుకునూరుపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గంగిశెట్టి పాండురంగం సెక్రెటరీ గంగిశెట్టి బాల్విటల్ ట్రెజరర్ గంగిశెట్టి రాజ్ కుమార్ ఆర్య వైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలుకాపర్తి స్రవంతి సెక్రటరీ వేముల స్వరూప ట్రెజరర్ నంగునూరి రమ్య మరియుకొండపాక మండల వాసవి క్లబ్ అధ్యక్షులు ఉప్పలరాజు సెక్రటరీ వేముల శివప్రసాద్ ట్రెజరర్ కాపర్తి రాజు పిఆర్వో పవన్ కుమార్ భక్తులు పాల్గొనడం జరిగింది.

# ఒక అసమర్థ హెూం మంత్రి వంగలపూడి అనిత ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి



అక్షర విజేత (విశాఖ బ్యూరో) హెూం మంత్రిగా వంగలపూడి అనిత వైఫల్యం చెందారని, ఆవిడ ఒక అసమర్ధ మంత్రి అని వైయస్సార్సీపి మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి అన్నారు, విశాఖపట్నంలో సోమవారం తమ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ హెూం మంత్రిగా బాధ్యతలు నిర్వహణలో అనిత పూర్తిగా విఫలం అయిందని, హెూదాను మరిచి అనుచిత విమర్శలు, నిందలువేయడం కనీస విజ్ఞత గౌరవ మర్యాదలు లేకుండా మాట్లాడడం తగదని హితవు పలికారు, మా పార్టీ పైన మాజీ ముఖ్యమంత్రి జగన్ పైన విమర్శలే అనిత ఎజెండాగా కొనసాగుతుందని, రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, ఎప్పుడు బడితే అప్పుడు ఎక్కడ పడితే అక్కడ హత్యలు, హత్యాయత్నాలు, దాడులు జరుగుతున్నా కూడా ఏనాడు హెూం మంత్రి స్పందించిన పాపాన పోలేదని, అనితకు సన్మానాలపై ఉన్న శ్రద్ధ ప్రజలపై లేనే లేదంటూ విమర్శించారు, అచ్చుతాపురం సెజ్ లోని ఫార్మా కంపెనీలో జరిగిన బ్లాస్ట్ పైన హెూం మంత్రి అబద్ధాలు చెబుతున్నారని, ఆ సంఘటనలో బాధితులను ఆదుకోవడంలోను, కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవడంలోను ప్రభుత్వం పూర్తిగా విఫలమైందనిఅన్నారు, మదనపల్లె సబ్ కలెక్టర్ ఆఫీసులో అగ్నిప్రమాదం జరిగితే హుటాహుటిన డీజీపీ సిఐడి చీఫ్ ను హెలికాప్టర్లో పంపిన విషయాన్ని గుర్తు చేసారు, అచ్చుతాపురం సెజ్ లో ప్రమాదం జరిగిన తర్వాత సహయ చర్యల పర్యవేక్షణకు ఎవరిని ఎందుకు పంపలేదని నిలదీశారు, అంటే కాగితాలకు ఇచ్చిన విలువ ఉత్తరాంధ్ర ప్రజలపై లేదా అని సూటిగా ప్రశ్నించారు, గతంలో ఏ మహిళ హెూం మంత్రి కూడా అనిత మాదిరిగా దిగజారి మాట్లాడలేదని అన్నారు, అనిత కేవలం రాజకీయ విమర్శలకే పరిమితమయ్యారని, హెూం మంత్రిగా తన బాధ్యతలను పూర్తిగా విస్మరించారని అన్నారు, నాడు ఎల్జి పాలిమర్స్ గ్యాస్ లీకేజ్ జరిగితే అప్పటి సీఎం జగన్ రాలేదని హెూం మంత్రి అనిత అబద్ధాలు చెబుతున్నారని, వాస్తవాలు గుర్తించి మాట్లాడితే బాగుంటుందని హెచ్చరించారు, తెల్లవారి సరికి మంత్రులతో సహా ప్రభుత్వ యంత్రాంగం అంతా అక్కడికి తరలి వెళ్లగా మధ్యాహ్నం ఆనాటి ముఖ్యమంత్రి జగన్ వచ్చారని, బాధితులకు ఏకంగా కోటి రూపాయల నష్టపరిహారం ఇప్పించారని, బాధితులలో ప్రతి ఒక్కరిని ఆదుకున్నారని గుర్తు చేశారు, ఇకనైనా హెూం మంత్రి బాధ్యతతో వ్యవహరించాలని, అనవసర విమర్శలు, నిందలు మానాలని లేనిపక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఎమ్మెల్సీ స్పష్టం చేశారు.

# లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ వనం బిక్షమయ్య జన్మదిన వేడుకలు

## -పేదలకు దుప్పట్లు పంపిణీ



అక్షర విజేత, దేవరకొండ : దేవరకొండ లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ వనం బిక్షమయ్య 67వ జన్మదిన పురస్కరించుకొని సోమవారం దేవరకొండ లోని బస్టాండ్ వద్ద పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ మాట్లాడుతూ జన్మదినాలు నాలుగు గోడల మధ్యన కాకుండా నలుగురిలో జరుపుకొని పేదవారికి సహాయం అందించడం అభినందనీయమని తెలిపారు. లయన్స్ సమాజానికి సేవలు అందిస్తూనే ప్రజల ఆదరణ పొందుతుందని పేద ప్రజల అనుగుణంగా విద్య వైద్య ఆరోగ్య కార్యక్రమాలతో పాటు అవగాహన సదస్సులు నిర్వహిస్తుందని తెలిపారు. బిక్షమయ్య జన్మదినం సందర్భంగా ఆయనను శాలువాలతో సత్కరించి పూల మొక్కను అందించి స్వీట్లు తినిపించారు. సమాజం ఒక దేవాలయం అని సమాజంలోని ప్రజలు దేవుళ్ళని లయన్స్ క్లబ్ విశ్వసిస్తుందని పేర్కొన్నారు. నేడు లయన్స్ క్లబ్ లో పని చేయడానికి ఎంతోమంది ముందుకు వస్తున్నారని వారందరికీ స్వాగతం పలుకుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.డబ్బుతో లయన్స్ క్లబ్ లో పనిచేసే ప్రతి ఒక్కరూ దానకర్ణులని దానం కన్నా మిన్న మరొకటి లేదని సమాజానికి మనం ఎంత ఇస్తే తిరిగి మనకు మరింత అందిస్తుందని అది గుర్తెరిగి సంపాదనలో రెండు శాతం సమాజానికి తెలియ చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సముద్రాల ప్రభాకర్, చిలుకూరి నిరంజన్ , దాచేపల్లి రాధాకృష్ణ, కొండూరు ఆంజనేయులు, డాక్టర్ పి జె సామ్సన్, గుద్దేటి జంగయ్య, చేరుపల్లి జయలక్ష్మి యల్లయ్య, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి మేధ విద్యాలయంలో రంగ రంగ వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**-కన్నుల పండువగా ఉట్టికొట్టే కార్యక్రమం**

**నల్లని వాడు...అల్లరి వాడు గోపికలోలుడు... యశోద తనయుడు...దేవకీ వసుదేవసుతుడు శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలు**




వక్తగా విచ్చేసిన సౌమ్య మాట్లాడుతూ విద్యార్థులు భగవద్గీత శ్లోకాలు నిత్యం పాటించాలని సూచించారు. ఆంగ్ల మాధ్యమంలో చదివిన మన భారతీయ సంస్కృతిని మరువకూడదన్నారు. సమసమాజ నిర్మాణానికి శ్రీ సాయి మేధ పాఠశాలలో చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సజిత, వైస్ ప్రిన్సిపాల్ నవీన్ కుమార్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.







అక్షర విజేత, తాండూరు : తాండూరు పట్టణం శ్రీ సాయి మేధ విద్యాలయంలో సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. విద్యార్థులు శ్రీకృష్ణ, గోపికల వేషాధారణతో కోలాటం, యోగ్ షాప్, పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉట్టికొట్టే కార్యక్రమం కన్నుల పండుగ జరిగింది. శ్రీకృష్ణుని వేషాధారణలో ఉన్న చిన్నారులు పోటీపడి పైకి ఎగురుతూ ఉట్టి పగులగొట్టారు.
ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సంప్రదాయాలు నేటి తరుణంలో పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు నేర్పించడంలో భాగంగా కృష్ణాష్టమి వేడుకలను ఆనవాయితీగా ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**-కన్నుల పండుగా ఉట్టికొట్టే కార్యక్రమం**



**అక్షర విజేత పిట్లం.** శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ఘనంగా వేడుకలు నిజామాబాద్ జిల్లా మోస్ర మండలం గోవూరు గ్రామంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గ్రామ యువకులు పెద్దలు చిన్నలు అందరు కలిసి కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలు శ్రీకృష్ణుని లీలలు వివరిస్తూ వాక్యానించారు. నల్లని వాడు...అల్లరి వాడు గోపిక గోపాలుడు... యశోద తనయుడు...దేవకీ వసుదేవసుతుడు శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. విద్యార్థులు శ్రీకృష్ణ, గోపికల వేషాధారణతో కోలాటం, యోగ్ షాప్, పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉట్టికొట్టే కార్యక్రమం కన్నుల పండుగ జరిగింది. శ్రీకృష్ణుని వేషాధారణలో ఉన్న చిన్నారులు పోటీపడి పైకి ఎగురుతూ ఉట్టి పగులగొట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సంప్రదాయాలు నేటి తరుణంలో విద్యార్థులకు నేర్పించడంలో భాగంగా కృష్ణాష్టమి వేడుకలను ఆనవాయితీగా ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వక్తగా విచ్చేసిన విద్యార్థులు భగవద్గీత శ్లోకాలు నిత్యం పాటించాలని సూచించారు. ఆంగ్ల మాధ్యమంలో చదివిన మన భారతీయ సంస్కృతిని మరువకూడదన్నారు. సమసమాజవైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**-కన్నుల పండుగా ఉట్టికొట్టే కార్యక్రమం**

నల్లని వాడు...అల్లరి వాడు గోపికలోలుడు... యశోద తనయుడు...దేవకీ వసుదేవసుతుడు శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. విద్యార్థులు శ్రీకృష్ణ, గోపికల వేషాధారణతో కోలాటం,పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉట్టికొట్టే కార్యక్రమం కన్నుల పండుగ జరిగింది. శ్రీకృష్ణుని వేషాధారణలో ఉన్న చిన్నారులు పోటీపడి పైకి ఎగురుతూ ఉట్టి పగులగొట్టారు. మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సంప్రదాయాలు నేటి తరుణంలో కృష్ణాష్టమి వేడుకలను ఆనవాయితీగా ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భగవద్గీత శ్లోకాలు నిత్యం పాటించాలని సూచించారు. ఆంగ్ల మాధ్యమంలో చదివిన మన భారతీయ సంస్కృతిని మరువకూడదన్నారు. చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తేజ్ పండుగకు హాజరైన చందంపేట పి ఎ సి ఎస్ చైర్మన్ జాల నర్సింహారెడ్డి



**అక్షరవిజేత, దేవరకొండ :** చందంపేట మండలం బుడ్డోని తండా గ్రామంలో తీజ్ పండుగకు చిత్రియాల శ్రీమంతులు మన ప్రియతమ నాయకులు నరసింహారెడ్డి పీసీసీ సభ్యులు చైర్మన్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ప్రతి సంవత్సరం ఈ పండుగను సంతోషంగా గడపాలని తండాలలో ఈ పండుగను ఎంతో ఘనంగా జరుపుకుంటారు ముఖ్యంగా మహిళలు ఈ పండుగను ఎంతో ఘనంగా నిర్వహిస్తారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పార్వతీ చందు నాయక్ మాజీ సర్పంచ్ బాలు ఉప సర్పంచ్లు యాదయ్య బాలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని అన్ని గ్రామాలలో శ్రీకృష్ణ భగవానుని జన్మదినం అయినటువంటి కృష్ణాష్టమి సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు.పలు గ్రామాలలో వేకువ జాము నుంచే ఆలయాలలో పూజ కార్యక్రమాలు జరిపారు.పిల్లలు శ్రీకృష్ణ,గోపికల వేషధారణలతో నృత్యాలు చేస్తూ అలరించారు. అనంతరం ఉట్టిని కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**గోపాలపురం మండలం అక్షర విజేత,** శ్రీ కృష్ణాష్టమి వేడుకలు రంగ రంగ వైభవంగా ఉదయం జరుపుకుంటున్న గోపాలపురం గ్రామానికి చెందిన బీసీ కాలనీ శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ కమిటీ కమిటీ సభ్యులు నిర్వహించారు. ఉదయం నుంచి పూజలు చేసుకుని పిల్లలు ఎంతో ఆసక్తిగా కృష్ణాష్టమి వేడుకలు జరుపుకుంటున్నారు. పుట్టు ఏర్పాటుచేసి ఉట్టు పగలగొట్టిన వారికి ఆలయ కమిటీ వేయి నూట పదహారులు ఏర్పాటు చేశారు. పుట్టుకొట్టేందుకు ఆసక్తిగా చిన్నలు పెద్దలు తరలిరావడం ఎంతో ఆసక్తిగా ఉంది అంటూ శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ కమిటీ, గోపాలపురం.



# జీవన ఉపాధి కోసం ఆటో నడుపుతుండ గా ప్రమాదవశాత్తు బోల్తా ఈనెల 5న పడి ఆటో డ్రైవర్ కిష్టప్పకు తీవ్రగాయాలతో

**-హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స పొంది**

**-సోమవారం కిష్టప్ప స్వగ్రామంలో మృతి చెందాడు**

**అక్షర విజేత, తాండూరు** తాండూరు నియోజకవర్గం యాలాల మండలం బిజార్ గ్రామానికి చెందిన పల్లెకిష్టప్ప జీవనోపాధి కోసం ఆటో నడుపుకొని జీవనం కొనసాగిస్తున్నాడు.ఆటో నడుపుతుండగా అందులో భాగంగా ఈనెల 5న కొంతమంది కూలీలను ఆటోలో ఎక్కించుకొని వెళ్లేందుకు ఆటో తోలుతున్నాడు గా ప్రమాదవశాత్తు రాగాపూర్ కోకట్ గ్రామాల మధ్య ఆటో అదుపుతప్పి ప్రమాదవశాత్తు బోల్తా పడింది దీంతో ఆటో నడుపుతున్న పల్లె, కిష్టప్పకు తీవ్ర గాయాలు అయ్యాయి.కుటుంబీకులు గాయపడిన కిష్టప్పను హైదరాబాద్ నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మెరుగైన వైద్యం కుటుంబీకులు అందించారు.అయినాప్పటికీ కిష్టప్ప తీవ్ర గాయాలు డాక్టర్లు, చికిత్స చేయించి ఇంటికి పంపించారు. కుటుంబీకులు స్వగ్రానానికి తీసుకొచ్చారు. కిష్టప్పకు తీవ్ర గాయాలు కావడంతోసోమవారం ఉదయం ఇంట్లో మృతి చెందారు.దీంతో కిష్టప్పనూ కుటుంబీకులు అంత్యక్రియ నిర్వహించారు.గ్రామం లోని ఆయన కుటుంబానికి కొంతమంది ఆర్థిక సాయం అందించారు.కిష్టప్ప పేదవాడు కావడంతో ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి.

## నెల్లికుదురు ఎస్సై రమేష్ బాబు



అక్షర విజేత : నెల్లికుదురు, మహబూబాబాద్ ప్రతినిధి యువత వ్యసనాలకు దూరంగా ఉండి,సన్మార్గంలో ప్రయాణించాలని నెల్లికుదురు ఎస్సై చిర్రా రమేష్ బాబు సూచించారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్(ఐపీఎస్) ఆదేశాలమేరకు పోలీస్ స్టేషన్స్ లో అధికారులు ఓపెన్ డ్రింకింగ్, మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ రైడ్స్ నిర్వహించడం జరిగింది.నెల్లికుదురు మండలంలోని ఎస్సై రమేష్ బాబు ఆయా గ్రామాల్లో సోమవారం పర్యటించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న యువకులను గుర్తించి వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదని సేవిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి సేవించరాదని సూచించారు. వ్యసనాలకు బానిసలుగా మారి ఈజీ మనీ కోసం లోన్ యాపులను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోవద్దని అన్నారు. ఇతర అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని సూచించారు. మండలంలో పలు ప్రదేశాల్లో విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టి వాహనాల్లో గంజాయి అక్రమ బెల్లం పిడిఎస్ రైసు వంటి అక్రమ వ్యాపారాలు కొనసాగకుంట కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. అందులో భాగంగానే వాహనాల తనిఖీ చేపట్టినట్టు తెలిపారు.

# విజ్ డమ్ ప్రీ స్కూల్ లో ఘనంగా జరిగిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



అక్షర విజేత నర్సంపేట/ విజ్ డమ్ ప్రీ స్కూల్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల కరస్పాండెంట్ జహంగీర్, డైరెక్టర్ జావేద్, ప్రిన్సిపాల్ ఫహీం సుల్తానా కార్యక్రమాన్ని ప్రారంభించగా చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపిక వేషాధారణలో అలరించారు. 120 మంది విద్యార్థులు వేషాధారణలో నృత్యం చేస్తూ పలువురిని ఆకర్షించడం జరిగింది. చిన్నారులు అందంగా అలంకరించుకొని పాఠశాలకు వచ్చి తమ తమ ప్రావీణ్యతను చాటుకున్నారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో చిన్నారులు పాల్గొని తమ ఆనందోత్సాలను వెలిబుచ్చారు. కృష్ణుడి గీతాలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జావేద్ మాట్లాడుతూ మన భారతదేశం అన్ని మతాలకు స్వర్గం లాంటిదని, భారత దేశంలో నివసించే ప్రజలంతా కుల మతాల కతీతంగా అన్నదమ్ముల వలె కలసి మెలసి ఉండాలని, విద్యార్థులంతా బాల్య దశ నుండే దేశభక్తిని అలవర్చుకోవాలని, తద్వారా ప్రపంచ దేశాల్లో భారతదేశాన్ని మొదటి స్థానంలో నిలపగలుగుతామని, మన అందరిదీ ఒకే జాతి, అది భరత జాతి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఫహిమ్ సుల్తానా, అకాడమిక్ ఇంచార్జి హారిక, ఉపాధ్యాయులు భద్రయ్య, శ్రీలత, దివ్య, సరితారాణి, మాధవి, రాధిక, అఖిల, స్వాతి, సౌజన్య, అనిత, రజనీ కుమారి, వినీల, అస్రా, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# హఫీజ్ పేట్ డివిజన్ ప్రకాష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన్ కమిటీ సభ్యులకి శుభాకాంక్షలు తెలిపిన బాలింగ్ గౌతమ్ గౌడ్



అక్షర విజేత శేరిలింగంపల్లి శేరిలింగంపల్లి హఫీజ్ పేట్ 109 డివిజన్ లోని ప్రకాశనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గ ప్రతి సంవత్సరం లాగే జరిగే అసోసియేషన్ ఎన్నికల్లో భాగంగా ఈ సారి ప్రకాష్ నగర్ కాలనీ వాసులు చింతకింది పవన్ గౌడ్ ని ఏకగ్రీవంగా కాలని అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నుకున్నారు తద్వారా నూతనంగా ఏర్పాటు చేసుకునటువంటి ప్రకాష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులను కలిసి అందరికీ శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది .కాలని నూతనంగా ఏర్పాటు చేస్కున్న కమిటీ పటిష్టంగా పని చేసి కాలని నీ అభివృద్ధి బాట తీసుకువెళ్లాలని కోరుకుంటూ కాలని సమస్యలకు తమవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అని తెలియచేయడం జరిగింది .కార్యక్రమం లో శ్రీనివాస్ గౌడ్, బెనర్జీ, పరమేశ్వర , ఆంజనేయులు , రాజారాం రెడ్డి, బాలరాజు గౌడ్ , సంగారెడ్డి ,వెంకటరెడ్డి బాబు గౌడ్ , వెంకటేష్ గౌడ్ ,తిరుపతి రెడ్డి , సింహాచలం , రాజు గౌడ్ , నరేందర్ గౌడ్ ,రాజేశ్వర్ రావు, బాపు రెడ్డి , భాస్కర్ తదితరులు పాలుగొనడం జరిగింది

# జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల పట్ల నిరసన తెలిపిన నర్సంపేట జర్నలిస్టులు



అక్షర విజేత నర్సంపేట/ రాష్ట్రంలో రోజురోజుకు జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు నర్సంపేట డివిజన్ సీనియర్ జర్నలిస్టు నాయకుడు గొడిశాల సదానందం గౌడ్ తెలిపారు. కొడంగల్ నియోజకవర్గంలోని కొండారెడ్డిపల్లె గ్రామంలో న్యూస్ కవరేజ్ కోసం వెళ్ళిన మహిళా జర్నలిస్టులపై కొందరు వ్యక్తులు చేసిన దాడుల పట్ల నర్సంపేట డివిజన్ పరిధి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో ర్యాలీ నిర్వహించి అమరవీరుల స్తూపం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సదానందం గౌడ్ మాట్లాడుతూ మీడియా స్వేచ్ఛను హరించే విధంగా కొందరు అక్రమార్కులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మహిళా జర్నలిస్థులపై దాడులకు పాల్పడ్డ వ్యక్తులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు బుర్ర వేణు గౌడ్, ముంతోజు కిరణ్, ఆగారపు స్వామి, మహాదేవుని జగదీష్,కందుల శ్రీనివాస్ గౌడ్ ,రాగంనరేందర్, పిట్టల కుమార్, మోహన్,నరేష్, రమేష్,శోభన్,ఇబ్రహీం,అఖిల్,సాయి,శ్రీకాంత్,రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన



అక్షర విజేత జైనూర్ ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది..జైనూర్ ఎస్సై సాగర్ తెలిపిన వివరాల ప్రకారం.. జైనూర్ మండల కేంద్రంలోని వేకర్ సెక్షన్ కు చెందిన పల్లపు లక్ష్మీ (41) కు నలుగురు పిల్లలు ముగ్గురు కొడుకులు,ఒక కూతురు ఉన్నారు. గతకొంత కాలంగా వీరి కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోంది. 2020 సంవత్సరంలో కూతురు పెళ్లికి తీసుకున్న అప్పును ఎలా తీర్చాలో బాధపడుతూ ఉండేది. దీంతో 25-08బి2024 ఆదివారం రాత్రి ఇంట్లో దూలానికి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. సోమవారం తెల్లవారుజామున కుటుంబ సభ్యులు గమనించి జైనూర్ పోలీసులకు సమాచారం అందించారు.. జైనూర్ ఎస్సై సాగర్ సంఘటన స్థలానికి పరిశిలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి కొడుకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాగర్ తెలిపారు.

# ఒకే రిజిస్ట్రేషన్ తో రెండు ఆటోలు.. సీజ్ చేసిన పోలీసులు







అక్షర విజేత రాజేంద్రనగర్ రాజేంద్రనగర్ మైలార్ దేవ్ పల్లిలోని ఒకే రిజిస్ట్రేషన్ రెండు ఆటోలు నడిపిస్తున్న వాటిని సోమవారం రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు పట్టుకున్నారు.

వివరాల్లోకి వెళ్తే.. మైలార్దేవ్పల్లి డివిజన్ దుర్గానగర్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ కానిస్టేబుల్ స్వామి సిబ్బందితో కలిసి విధులు నిర్వహిస్తున్నాడు. ఈ సమయంలో ఒకే రిజిస్ట్రేషన్ తో (టిఎస్15యూఎఫ్1543) నెంబర్ ఉన్న రెండు ఆటోలు ట్రాఫిక్ పోలీసులకు కనిపించాయి. వెంటనే అలర్ట్ అయి రెండు ఆటోలను ఆపి వివరాలను సేకరించారు.

అందులో ఒకటి ఒరిజినల్ రిజిస్ట్రేషన్ ఆటో కాగా మరొకటి డమ్మీ నెంబర్ ప్లేట్ గా గుర్తించారు. అక్రమంగా ఒకే రిజిస్ట్రేషన్ పై రెండు ఆటోలను నడిపిస్తున్నట్లు గుర్తించారు. రెండు ఆటోలను స్వాధీనం చేసుకోని కేసు నమోదు చేశారు. విచారణ నిమిత్తం మైలార్ దేవ్ పల్లి పోలీసులకు అప్పగించారు.

# నాగోల్ లో ట్రూ హెల్త్ డయాగ్నస్టిక్ ఘనంగా ప్రారంభోత్సవం



అక్షర విజేత /ఎల్బీ. నగర్ నాగోల్ లోని ఆనంద్ నగర్ చౌరస్తా దగ్గరలో ఫత్తుల గూడాలో ట్రూ హెల్త్ డయాగ్నస్టిక్ ను మనసురాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటువంటి క్లినిక్ ను ప్రజలఅందరికీ ఉపయోగపడేలా క్లినిక్ ను ప్రారంభించడం సంతోషకరమన్నారు. ప్రారంభించిన యజమానికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం డైరెక్టర్ డాక్టర్ జయవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ఇక్కడ న్యూరో సర్జరీ డాక్టర్ అన్నివేళలా ప్రజలకి అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. వెన్నుపూసకు సంబంధించిన అన్ని రకాల ప్రాబ్లమ్స్ కి వైద్యం చికిత్స కూడా ఇక్కడ చేస్తామని తెలిపారు. అధునాతనమైన పరికరాలతో శస్త్ర చికిత్స చేస్తామని తెలిపారు.నావిగేషన్ గైడెన్స్ పద్ధతిలో ఇక్కడ చికిత్స ప్రత్యేకమని డైరెక్టర్ జయవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ శ్రీజ, తిమ్మారెడ్డి, కృష్ణారెడ్డి, మూర్తి, అమీర్ భాష, విశ్వక్ సేనా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దహన సంస్కారాల ఖర్చులకు ఆర్థిక సహాయం అందించిన జనతా ట్రస్ట్ మిత్రులు...



అక్షర విజేత నర్సంపేట/ ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన కాసుల లక్ష్మణ మూర్తి అనారోగ్య కారణంతో మృతి చెందగా దహన సంస్కారాలు చెయ్యానికి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న విషయం తెలిసి దహన సంస్కారాల ఖర్చులకు 7, 000/ రూపాయల ఆర్థిక సహాయం అందించిన జనతా ట్రస్ట్ మిత్రులు భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, శీలం సత్యనారాయణ, వజినపెల్లి విజయ్, కొంకిస యశ్వంత్ కనపర్తి సతీష్, ఆరెల్లి వేణు, అచ్చ దయాకర్, గుడిపూడి రాధ కృష్ణ, బుడిద ముఖేష్,ఈసం లక్మి నారాయణ, జనతా ట్రస్ట్ సభ్యులు . పాల్గొన్నారు.

# ఆర్.వీ.స్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు.

## -వేషధారణలతో అలరించిన చిన్నారులు.





**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** శ్రీ కృష్ణాష్టమి జన్మదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ఎక్లాస్ ఖాన్ పేట గ్రామంలో ఉన్న ఆర్ వి.స్కూల్లో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ప్రిన్సిపల్ రవీందర్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా విద్యార్థులు వేసిన బాలకష్ణుడు,గోపికలు,రాధ,రుక్మిణి,సత్యభామ,యశోద వంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులు వేసిన వేషధారణలు అలరించాయి.అలాగే ఉట్టు కొట్టే కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రవీందర్ మాట్లాడుతూ ,,కృష్ణాష్టమి యొక్క విశిష్టతను, కృష్ణుని జన్మ వృత్తాంతం,బాల్యం నుంచి కంస వధ,తదితర అంశాలను ఆయన వివరించారు.అలాగే మోక్షం,యోగం, జ్ఞానం, భక్తి వంటి పవిత్రమైన అంశాలతో మనకు కష్ణ గీత ద్వారా అందించిన భగవద్గీత ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ వేడుకలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, కే.సబితా,టీ.బాలరాజ్, జి.పూజ,చిన్నారి విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు...

# బీజేపీ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు

-క్రమశిక్షణ కలిగిన బీజేపీ పార్టీ సైనికులు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముందుండాలి

-గ్రామాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.

-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భోస్లే మోహన్ రావ్ పటెల్



**అక్షర విజేత ప్రతినిధి నిర్మల్ జిల్లా** సిర్గాపూర్ గ్రామంలోని రుక్మా రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యశాల ఆర్మూర్ శాసన సభ్యులు పైడి రాకేష్ రెడ్డి. మరియు జిల్లా అధ్యక్షులు అంజుకుమార్ రెడ్డి.అధ్యక్షతన నిర్వహించడం జరిగింది సందర్భంగా సెప్టెంబర్ 1 నుండి సెప్టెంబర్ 30 వరకు సాధారణ సభ్యత్వ నమోదు ప్రక్రియ ఉంటుందని, అలాగే అక్టోబర్ మాసంలో క్రియాశీల సభ్యత్వ నమోదు ప్రక్రియ నడుస్తుందని, నవంబర్ 10 నాటికి మొత్తం జాతీయస్థాయిలో సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తి చేయాలనే లక్ష్యాన్ని జాతీయ పార్టీ పెట్టుకుందని తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు చేయాలని పిలుపునిచ్చారు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీలో సభ్యత్వం తీసుకోవడం మనందరికీ గర్వకారణం అవుతుందని, ఈ విషయాన్ని గ్రామంలో ప్రతి ఇంటికి తీసుకువెళ్లాలని భోస్లే మోహన్ రావ్ పటేల్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు. బోస్లే మోహన్ రావు పటేల్. సత్యనారాయణ గౌడ్. బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదు అవగాహన సదస్సు. ఈసారి మరింత రెట్టింపు ఉత్సాహంతో కార్యకర్తలు అందరూ కలిసి పనిచేద్దాం.

-ప్రతి ఇంటింటికి వెళ్లి బిజెపిలో చేర్చే విధంగా పని చేద్దాం.

-ముధోల్ స్థానిక ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్.



**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** నిర్మల్ జిల్లా సిర్గాపూర్ రుక్మరెడ్డి గార్డెన్ లో భారతీయ జనతా పార్టీ నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు అవగాహన సదస్సు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిలుగా ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి. మరియు జిల్లా అధ్యక్షులు అంజి కుమార్ రెడ్డి.పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశంలోనే నెంబర్‌వన్ స్థానంలో ఉన్న బీజేపీ సభ్యత్వ నమోదును ఈసారి మరింత రెట్టింపు ఉత్సాహంతో కార్యకర్తలందరూ పాల్గొని పెద్ద సంఖ్యలో సభ్యత్వ నమోదు చేయించాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా అందరూ కలిసికట్టుగా పనిచేసి నెంబర్‌వన్ స్థానంలో నియోజకవర్గాన్ని నిలబెట్టాలన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి వారిని బీజేపీ సభ్యులుగా చేర్చుకోవాలని పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా పదాధికారులు, మండలాల అధ్యక్షులు.అసెంబ్లీ కన్వీనర్లు, వివిధ మోర్చల అధ్యక్షులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

-నంబర్ ప్లేట్లు లేకుండా, నంబర్ ప్లేట్స్ వంచినా, అడ్డుగా స్టిక్కర్స్ వేసి వాహనదారులు తమ వాహనాలు నడిపితే సీజ్ చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేస్తాము భైంసా పట్టణ సీఐ డీ రాజారెడ్డి.

-నంబర్‌ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు





**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** భైంసా పట్టణ సీఐ రాజారెడ్డి మాట్లాడుతూ నంబరు ప్లేట్లు లేకుండా,నంబర్ ప్లేట్స్ వంచినా, అడ్డుగా స్టిక్కర్స్ వేసి వాహనదారులు తమ వాహనాలు నడిపితే సీజ్ చేసి,క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని భైంసా పట్టణ సీఐ డీ.రాజారెడ్డి హెచ్చరించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద సీఐ మాట్లాడుతూ.. వాహనదారులు తమ వాహనాలకు ముందు, వెనక తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లు అమర్చుకోవాలన్నారు. నంబర్ ప్లేట్స్ లేకుండా వాహనాలు నడపడం, స్టిక్కర్స్ వేయడం, వంచడం, ట్రిపుల్ రైడింగ్, సౌండ్ పొల్యూషన్ వంటివి చేయడం చట్టరీత్యా నేరమన్నారు. అలాంటి

వాహనాలను గుర్తించి సీజ్ చేయడం జరిగిందన్నారు. అట్టి వాహనాలను పోలీస్ స్టేషన్ కి తరలించడం జరుగుతుందని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, లేకపోతే జరిమానాలు తప్పవన్నారు. భైంసా టౌన్ పరిధిలో ప్రతినిత్యం వాహనాల తనిఖీతోపాటు బ్రీత్ అనలైజర్ ద్వారా డ్రంక్,డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష పడుతుందన్నారు. చిన్నపిల్లలకు తమ తల్లిదండ్రులు వాహనాలు నడపనివ్వద్దని ఇచ్చినచో అటువంటి వారిపై చర్యలు తప్పవని అన్నారు.

# హైడ్రా మరో సంచలనం..

# 225 మందికి నోటీసులు




**అక్షర విజేత రాజేంద్రనగర్** హైడ్రా మరో సంచలనానికి తెరలేపబోతోందా అందరిలోను ఇపుడిదే టెన్షన్ పెరిగిపోతోంది. ప్రముఖ సినీనటుడు, హీరో అక్రినేని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ సెంటర్ ను శనివారం కూల్చేసిన హైడ్రా ఆదివారం మరో సంచలంరేపింది. మణికొండ ప్రాంతంలో చాలామంది సినీ ప్రముఖులు ఉంటున్న చిత్రపురి కాలానీలోని 225 మందికి నోటీసులు జారీచేసింది. మణికొండ మున్సిపల్ కమీషనర్ తరపున 225 విల్లా యజమానులకు నోటీసులు అందాయి. చిత్రపురి కాలనీలో నిర్మించిన 225 విల్లాలకు ఎలాంటి అనుమతులు లేవని కమీషనర్ నోటీసుల్లో స్పష్టంగా చెప్పారు. నోటీసులు అందుకున్న 15 రోజుల్లో సమాధానం ఇవ్వాలని కమీషనర్ నోటీసులో చెప్పారు. 15 రోజుల్లోగా సమాధానాలు చెప్పకపోతే కూల్చివేతలు తప్పవని నోటీసులు జారీచేసిన సిబ్బంది సినీ ప్రముఖులకు చెప్పినట్లు సమాచారం. హైడ్రా తరపున మణికొండ మున్సిపల్ కమీషనర్ 225 మంది ప్రముఖులకు నోటీసులు జారీచేశారు. జీవో 658కి విరుద్ధంగా రోహౌజుల పేరుతో చిత్రపురి కాలనీలో చాలామంది ప్రముఖులు విల్లాలు నిర్మించుకున్నారు. విల్లాలు నిర్మించుకుని కూడా చాలా సంవత్సరాలవుతోంది. ఇంతకాలం అక్రమనిర్మాణాలని తెలిసినా ప్రభుత్వాలు పట్టించుకోలేదు. అలాంటిది ఇపుడు హైడ్రా ఏర్పాటైన తర్వాత గ్రేటర్ పరిధిలోని ప్రముఖుల ఫాంహౌసులు, అక్రమనిర్మాణాలు, అక్రమంగా నిర్మించిన కాలనీలు, చెరువులు, కుంటల ఆక్రమణల వివరాలను హైడ్రా సేకరిస్తోంది. ఇరిగేషన్, రెవిన్యు, జీహెచ్ఎంసీ, హెఎండీఏ ఉన్నతాధికారులతో సమీక్షలు జరుపుతు అక్రమనిర్మాణాల వివరాల సమాచారాన్ని హైడ్రా కమీషనర్ ఏవీ రంగనాథ్ తీసుకుంటున్నారు.

ఇందులో భాగంగానే ఎన్ కన్వేన్షన్తో పాటు జన్వాడలో కేటీఆర్ ఫాం హౌస్ లాంటివి చాలావరకు అక్రమంగా నిర్మించినట్లు బయటపడుతున్నాయి. ఎన్ కన్వెన్షన్ సెంటర్ను కూల్చేసిన హైడ్రా ఇపుడు చిత్రపురి కాలనీలో ఉంటున్న 225 మంది సినీ ప్రముఖులకు నోటీసులు జారీచేసింది. చిత్రపురి కాలనీ సోసైటి కొన్నింటి నిర్మాణాలను అనుమతులు తీసుకుని ఇష్టంవచ్చినట్లు నిర్మాణాలు చేయించేసింది. అలాగే జీం1 అంతస్తుకు అనుమతి తీసుకుని జీం2 అంతస్తులు కట్టేసినట్లు మణికొండ మున్సిపల్ అధికారులు గుర్తించారు. చిత్రపురి కాలనీ నిర్మాణాలపై చాలా ఫిర్యాదులున్నాయి. అలాంటి ఫిర్యాదులను ఇపుడు హైడ్రా కారణంగా మున్సిపాలిటీలు, పంచాయితీలు దుమ్ము దులిపి బయటకు తీస్తున్నాయి. చిత్రపురి కాలనీలో ప్రముఖులు ఎవరెవరు ఉంటు న్నారు ? ఎవరెవరు నిబంధనలను ఉల్లంఘించారనే విషయం తొందరలోనే బయటపడుతుంది.

## నారక్కపేట లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**అక్షర విజేత నర్సంపేట/** కొబ్బరికాయ కొట్టి ఉట్టి కొట్టె వేడుకలను ప్రారంభించిన నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్
నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామం లో శ్రీ కృష్ణ అష్టమి సందర్భంగా దుష్టామి వేడుకలు ఘనంగా నిర్వహించారు నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ కొబ్బరికాయ కొట్టి ఉట్టి కొట్టె వేడుకలను ప్రారంభించారు వేడుకల కార్యక్రమంలోగ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీపతి సుమన్ గౌడ్ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు శివ ఏస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు మామిడి కృష్ణ మాజీ విద్యా కమిటీ చైర్మన్ కోడూరు రాయాసబ్ కోశాధికారి వద్దూరి నాగబాబు నాయకులు బోడిగే సుమన్ గౌడ్ దండెం రాజేష్ హస్సన్ వడ్లురి రాజేష్ కోడూరు రాజశేఖర్ కావాటి గణేష్ కూడుతల గుణ కృష్ణం రాజు రాంబాబు పాల్గొన్నారు

## ముగిసిన ఓపెన్ నేషనల్ కరాటే ఛాంపియన్షిప్

**-కథాస్ విభాగంలో పీర్లగూడ చిన్నారి మరిత్విక్ వాసుదేవ్ కు గోల్డ్ మెడల్.**

**-అభినందించిన సీఐ,గోపాల్,మాస్టర్.!**



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** ఓపెన్ నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ టైగర్స్ హెూటల్ అకాడమీ జాఫర్ ఖాన్ మాస్టర్ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ లోని బాలాపూర్ ఎక్స్ రోడ్ ఏజే.పీర్లపాలస్ ఫంక్షన్ హాల్ లో ఓపెన్ నేషనల్ కరాటే ఛాంపియన్షిప్-2024 నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా కథాస్ విభాగంలో అవినాష్ పీర్లగూడెం మరిత్విక్ వాసుదేవ్ గోల్డ్ మెడల్ గెలిచారని నిర్వాహకులు తెలిపారు.తొనుగర్ ప్రదీప్,రేశ్వంత్ సిల్వర్ మెడల్ గెలిచారన్నారు.ఈ పోటీలలో గెలిచిన విద్యార్థులను కొత్తూరు సీఐ నరసింహారావు,గోపాల్ లు అభినందించారు.ఈ సందర్భంగా సీఐ చిన్నారులను ఉద్దేశించి మాట్లాడుతూ,,ప్రతిరోజు విద్యార్థులకు కరాటే చాలా అవసరం,శారీరకంగా మానసికంగా ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.అలాగే ప్రతి ఒక్కరు కరాటే నేర్చుకోవాలని తెలిపారు.అనంతరం మాస్టర్ శివకృష్ణ మాట్లాడుతూ,,ప్రతిరోజు వ్యాయామంతో పాటు కరాటే కూడా నేర్చుకోవాలని కోరారు.ముందుముందు ఎన్నో విజయాలను సాధించాలని కోరారు.టోర్నమెంట్లో పాల్గొన్న విద్యార్థులలో అవినాష్,పీర్లగూడెం రిత్విక్,వాసుదేవ్ గోల్డ్ మెడల్ గెలిచారు.ప్రదీప్. రేశ్వంత్. సిల్వర్ మెడల్ గెలిచారు...

## వైన్స్‌లో దొంగతనం.. భారీగా నగదు మాయం



**అక్షర విజేత : గూడూరు,మహబూబాబద్ ప్రతినిధి** జిల్లా గూడూరు మండల కేంద్రంలో గణేష్ వైన్స్ లో ఆదివారం అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. రేకులకు బిగించి ఉన్న స్క్రూలను తీసి రేకుల పైనుంచి వైన్ షాప్ లోకి చొరబడి దాదాపుగ రూ. 4 లక్షల 50 వేల రూపాయల నగదును దొంగతనం చేసినట్లు వైన్ షాప్ నిర్వాహకులు తెలిపారు. విషయం తెలుసుకున్న గూడూరు ఎస్సై గిరిధర్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు వైన్ షాప్ లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పర్యవేక్షిస్తున్నారు. క్లూస్ టీం అధికారులు కూడ సంఘటన జరిగిన ప్రదేశానికి వచ్చి విచారణ చేపడుతున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# వైద్య చికిత్సకు ఉప్పల ట్రస్టు సహాయం

**-చిన్నారికి అండగా మేమున్నాం.**

**-ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,ఉప్పల వెంకటేష్ వెల్లడి.**

**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** ఆమనగల్ మున్సిపాలిటీకి చెందిన ఎండీ.రఫీ దంపతుల బాబుకు అనారోగ్యంగా ఉండటంతో హాస్పత్రికి వెళ్ళగా,బ్రెయిన్ కి సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నారని వైద్యులు చెప్పడంతో దంపతులు నిర్ధాంతపోయరు.విషయం తెలుసుకున్న తలకొండపల్లి మాజి జెడ్పిటిసి,మిషన్ భగీరత రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,ఉప్పల వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా వైద్య చికిత్స నిమిత్తం రూ.10000 /-రూపాయలు ఆర్థిక సహాయాన్ని మాజి ఎంపీపీ తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్ తో అందించారు.ఆర్థిక సహాయాన్ని అందించిన వారిలో మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్,జిల్లా ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ మెంబెర్ రావూఫ్ తదితరులు పాల్గొన్నారు...



# గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి

**- ఎస్ ఎఫ్ ఐ కోదాడ నియోజకవర్గం అధ్యక్షుడు కత్తి నాగబాబు**

**అక్షరవిజేత కోదాడ** తెలంగాణ రాష్ట్రంలోని సంక్షేమ హాస్టల్స్, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని బి ఎస్ ఎఫ్ ఐ కోదాడ నియోజకవర్గం అధ్యక్షుడు కత్తి నాగబాబు అన్నారు.మునగాల మండల కేంద్రంలో అయన పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులకు ఇస్తున్న మెస్ చార్జీ లను 15 వందల రూపాయల నుండి నాలుగు వేల రూపాయలకు పెంచాలని పెండింగ్ లో ఉన్న ఫీజు రియాబర్స్మెంట్, స్కాలర్షిప్పు లను వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ గురుకులాలకు పూర్తిస్థాయి ప్రిన్సిపాల్ ను నియమించాలని, సంక్షేమ హాస్టల్స్ గురుకులాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరారు. ప్రభుత్వ కాలేజీలలో సీట్ల సంఖ్య పెంచాలని, ప్రభుత్వ హాస్టల్స్ గురుకు లాలు ఖాళీగా ఉన్న వార్డెన్స్, వర్కర్స్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. బీసీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా మండల స్థాయిలో ఇంట ర్వ్యూ నిర్వహించి ఐదు లక్షల మంది లబ్దిదారులను ఎంపిక చేశారని కానీ ఏ ఒక్కరికి కూడా రుణమిచ్చిన పాపాన పోలేదని తెలిపారు.



# బస్సును ఢీకొన్న స్కూటీ..తప్పిన భారీ ప్రమాదం



**-అదుపుతప్పి బస్సు కిందికి దూసుకెళ్లిన స్కూటీ.!**

**-హాస్పత్రికి తరలించిన స్థానికులు.**

**-కొత్తూరులో రోడ్డు ప్రమాదం**

**అక్షరవిజేత,రంగారెడ్డి జిల్లా బ్యూరో:** అదుపు తప్పి బస్సు కిందికి దూసుకెళ్ళి,భారీ ప్రమాదం నుండి తప్పించుకున్న సంఘటన చోటుచేసుకుంది.హైదరాబాద్ నుండి వస్తున్న షాద్ నగర్ వైపు వస్తున్న ప్రైవేట్ ఆర్టీసీ ఎక్స్ప్రెస్ ను బస్సును ఎదురుగా వస్తున్న హీరో యాక్టీవ్ స్కూటీపై వెళ్తున్న వ్యక్తులు అదుపుతప్పి ఢీకొనడంతో ఈ సంఘటన జరిగిందని స్థానికులు తెలిపారు.కాగా, సరైన సమయంలో డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి,బ్రేక్ వేయడంతో భారీ ప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరిపించుకున్నారు.లేకుంటే స్కూటీపై వెళ్తున్న వ్యక్తులు భారీ ప్రమాదానికి గురయ్యేవారని స్థానికులు చేబుతూన్నారు.



### సీసీ రోడ్డు వల్లనే ప్రమాదం.!


కొత్తూరు మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణం వల్లనే ఈ ప్రమాదానికి కారణం అయ్యిందని అంటున్నారు.కారణం రోడ్డుపై కంకర తేలడంతో పాటు,అసంపూర్తిగా వేయడం వల్లనే అని చెబుతున్నారు.ఏదేమైనా గాని బస్సు డ్రైవర్ చాకచక్యం,స్కూటీపై వెళ్తున్న వ్యక్తుల ముందు చూపు వల్ల భారీ ప్రమాదం నుంచి బయటపడ్డారనేదాంట్లో ఎలాంటి సందేహం లేదు.ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

### గాయపడిన వారి వివరాలు:

గాయపడిన వ్యక్తి ముచ్చింతల్ గ్రామానికి చెందిన సుధాకర్(32)గా గుర్తించినట్లు స్థానికుల ద్వారా తెలిసింది. ప్రమాదానికి గురైన వ్యక్తిని స్థానికులు తక్షణమే స్పందించి,అంబులెన్స్ ఎక్కించి ఆసుపత్రికి తరలించారు.

# విష జ్వరాల నుండి రక్షించాలని వార్డ్ ప్రజలు వేడుకలు

**అక్షర విజేత నర్సంపేట/** నర్సంపేట పట్టణంలో ఒకటో వార్డు కౌన్సిలర్ దేవోజు తిరుమల వర్షాకాల రిత్యా విష జ్వరాలు నుండి రక్షించాలని మున్సిపాల్ అధికారులకు పలుమార్లు తెలియజేసిన ఇప్పటివరకు వార్డుల్లో పాగింగ్ చేయలేదు, పిచికారి చేయలేదు, కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడా వేయలేదు మురికి కాల్వలలో వాటర్ బాల్స్ గతంలో వేసేవారు వాటినిపూర్తిగా మరిచిపోయినారు, కనీసం వార్డుల్లో మురికి కాలువలో వేరుకపోయినా మట్టి ని తీయలేదు పిచ్చి మొక్కల్ని తొలగించలేదు ప్రజల ఆరోగ్య రీత్యా ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఒకటో వార్డు ప్రజలు కోరుచున్నారు



Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com